తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :02, సంచిక : 349 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం మార్చి 28, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur









☛నాపై కక్షతో బిడ్డ పెళ్లికి బెయిల్‌పై వచ్చేలా జైల్లో పెట్టారు☛తెలంగాణను అప్పులకుప్ప చేసి అప్పగించారు ☛అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది☛కాళేశ్వరం పేరుతో డబ్బులు వృధా చేశారు☛కెటిఆర్ కక్షసాధింపు వ్యాఖ్యలపై సిఎం రేవంత్ ఆగ్రహం

# కక్షసాధింపు చర్యలు తీసుకుంటే జైల్లో ఉండేవారు

**హైదరాబాద్,మార్చి27(తెలుగు వెలుగు):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వాడి వేడిగా చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భ ంగా మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలాయి. సీఎం రేవంత్ రెడ్డి.. కేటీఆర్ మధ్య పరస్పర విమర్శలు చోటుచేసుకున్నాయి. తొలుత మాట్లాడిన కేటీఆర్.. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు.కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు. కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనే.. చర్లపల్లి జైల్లోనే ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే.. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రులు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు-ఆపమని అడిగినా.. జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే.. పై నుంచి ఆదేశాలు ఉన్నాయనేవారు. రాజకీయ కక్షసాధింపులు చేసింది మీరు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై

వివరాలు 2లో

# సెంట్రల్ వర్సిటీ భూముల వేలం ఆపండి

●సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ



**హైదరాబాద్,మార్చి27(తెలుగు వెలుగు):** జిహెచ్ఎంసి పరిధిలో ప్రభుత్వ భూముల వేలం పక్రియను వెంటనే ఆపాలని సిఎం రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం వేయవద్దని సూచించారు. వనరుల పేరిట పర్యావరణాన్ని నాశనం చేయడం మంచిది కాదని హితువు పలికారు. హెచ్‌సియులో 400 ఎకరాల భూమిని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. జీవ వైవిధ్యంతో కూడిన ప్రాంతాన్ని కాంక్రీట్ జంగిల్‌లా మార్చవద్దని కిషన్ రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

పదో తరగతి పేపర్ లీకేజీపై

# విద్యార్థి పిటిషన్

- వచ్చే నెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం



# ఐదేళ్లలో 4 లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

☛కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్ప రూ.2 లక్షల 20 వేల కోట్లు

☛వెల్లడించిన కాగ్ నివేదిక ...☛అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క



**హైదరాబాద్,27(తెలుగు వెలుగు):** తెలంగాణ అసెంబ్లీలో గురువారం కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు- కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లు-గా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం ఎఇః పరిధి పెరిగినట్లు- తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది.

వివరాలు 2లో




# టెన్త్ పేపర్ లీకేజీలో ఇద్దరు అధికారుల సస్పెన్షన్

**కామారెడ్డి,మార్చి27(తెలుగు వెలుగు):**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పరీక్షా పత్రం లీకేజీ ఘటనలు చోటు-చేసుకుంటున్నాయి. అధికారులు చర్యలు తీసుకుంటున్నా.. లీకేజీలు మాత్రం ఆగడం లేదు. తాజాగా బుధవారం కూడా కామారెడ్డిలో లీకేజీ ఘటన చోటు-చేసుకుంది. జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాలలో సిబ్బంది పరీక్షా పత్రంలోని కొన్ని ప్రశ్నలను లీక్ చేశారు. బుధవారం కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పరీక్షా పత్రం లీకేజీ అయింది. పరీక్షకు కొన్ని నిమిషాల ముందు సిబ్బంది కొందరు ప్రశ్నలను

వివరాలు 2లో

# వందశాతం రుణమాఫీ నిరూపిస్తారా...?

☛మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది.

☛దొడ్డు వడ్లకు 500 బోనస్ ఎక్కడ పోయింది

☛బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పెట్టింది

☛ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చలో కెటిఆర్



**హైదరాబాద్,27(తెలుగు వెలుగు):** కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు.

వివరాలు 2లో

# మృతదేహాల గుర్తించటానికి టన్నెల్ లోపలికి వెళ్లిన క్యాడవర్ డాగ్స్



**మహబూబ్‌నగర్,మార్చి27(తెలుగు వెలుగు):** దోమల పెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో క్యాడవర్ డాగ్స్ మృతదేహాల ఆచూకీని గుర్తించడానికి మరోసారి లోపలికి వెళ్లాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం నేపథ్యంలో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటిని నియమించింది. ఆయన ఇక్కడనే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆయన సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు.ఆయన మాట్లాడుతూ 34 రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయక బృందాలు నిరంతరా యంగా కృషి చేస్తున్నాయని, రోజుకు మూడు షిఫ్టులుగా 600 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు. సహాయక బృందాల మధ్య సమన్వయంతో టన్నెల్‌లో ఉన్న మట్టి, టీబీఎం భాగాలు, ఊట నీటిని తొలగిస్తూ సహాయ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వెలువడిన వ్యర్థ పదార్థాలను లోకో ట్రైన్ ద్వారా తరలించడంతో పాటు, అధిక సామర్థ్యం గల పంపుల ద్వారా నీటిని

వివరాలు 2లో

# డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

- జనాభా ప్రాతిపదికన అంగీకరించే ప్రసక్తి లేదు
- 24 నుంచి 19 శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం
- 11 ఏళ్లయినా ఎపి విభజన మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు
- కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానంలో సిఎం రేవంత్



**హైదరాబాద్,27(తెలుగు వెలుగు):** డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహద పడుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, కేవలం రాష్ట్రం యూనిట్‌గా మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో

# పరిశ్రమల స్థాపనను అడ్డుకుంటున్న విపక్షం

అసెంబ్లీలో సభ్యుల తీరుపై మండిపడ్డ శ్రీధర్ బాబు



**హైదరాబాద్,మార్చి27(తెలుగు వెలుగు):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల చివరి రోజున సభలో తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో మాట్లాడుతూ, ప్రతిపక్షాలు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణాన్ని రూపొందించే ప్రయత్నంలో ప్రభుత్వంపై అవరోధాలు

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం





# శాసనమండలి సభ్యులకు ఘన సత్కారం..

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్

**హైదరాబాద్,27(తెలుగు వెలుగు):**శాసనమండలిలో పదవీ కాలం పూర్తి చేసుకున్న సభ్యులను ఘనంగా సత్కరించారు. శాసనమండలి ఆవరణ కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేం దర్ రెడ్డి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పదవీ కాలం పూర్తి చేసుకున్న తొమ్మిది మంది సభ్యులను సత్కరిం చారు. మార్చి 29వ తేదీతో పదవీ కాలం ముగుస్తున్న టీ.జీవన్ రెడ్డి , కూర రఘోత్తమ రెడ్డి అలుగుబెల్లి నర్సిరెడ్డి మహమూద్ అలీ సత్యవతి రాథోడ్ శేరి సుభాష్ రెడ్డి , యెగ్గె మల్లేశం , మిర్జా రియాజుల్ హుస్సేన్ ఎఫెండీ తో పాటు మే 1 వ తేదీతో పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న ఎంఎస్ ప్రభాకర్ రావు సత్కరించారు. మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ , మంత్రులు డి. శ్రీధర్ బాబు దామోదర రాజనర్సింహా , పలువురు శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## టెన్త్ పేపర్ లీకేజీలో ఇద్దరు అధికారుల సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

కాగితంపై రాసి బయటకు పంపారు. ఆ ప్రశ్నలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి చర్యలు తీసుకున్నారు. జుక్కల్ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సునీల్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ భీం, ఇన్విజిలేటర్ దీపికపై సస్పెన్షన్ వేటు వేశారు.

## స్టాలిన్ బుట్టలో పడి కేంద్రంపై నిందలు

### - డీలిమిటేషన్ తీర్మానాన్ని వ్యతిరేకించిన బిజెపి

**హైదరాబాద్,మార్చి27(తెలుగు వెలుగు):**అసెంబ్లీలో డీ లిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బిజెపి వ్యిరేకించింది. ఈ తీర్మానంపై బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ స్పందించారు. శాసన సభలో ముఖ్యమంత్రి నియోజకవర్గాల పునర్విభజనపై తీర్మానం ప్రవేశ పెట్టాడు.. దాని పై చర్చ చేస్తాం అంటే అవకాశం ఇవ్వడం లేదు.. డీ లిమిటేషన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోరాటం చేస్తామని అంటున్నారు.. ఇప్పుడు కొత్తగా కలవడం ఏంటి..? కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎప్పుడో కలిసిపోయాయి.. మొన్న చెన్నైలో ఇరు పార్టీలు వెళ్లి స్టాలిన్ వీపు గోకి వచ్చారు.. స్టాలిన్‌కు వీపు దురద పెట్టడానికి కారణం ఉంది.. వచ్చే కొద్ది రోజుల్లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. కాబట్టి స్టాలిన్ డీ లిమిటేషన్ పై చర్చ పెట్టాడు.. కానీ మన రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉంటే ఇక్కడ పని చేయడం మానేసి స్టాలిన్ వీపు గోకడానికి వెళ్ళారు.. డీ లిమిటేషన్ ఎవరికీ తెలియకుండా ఏమైనా చాటుగా చేస్తారా? డీ లిమిటేషన్ వల్ల ఏదో నష్టం జరగబోతున్నట్లు ప్రచారం చేస్తున్నారు.. వారి పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతని పక్కదారి పట్టించేందుకు మోడీపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు.. బీజేపీకి దేశంలోని అన్ని ప్రాంతాలు సమానమే.. అన్ని ప్రాంతాల్లో ప్రజలు మాకు సమానమే.. ఎక్కడా కూడా ఎలాంటి నష్టం ఉండబోదని కేంద్ర మంత్రులు బహిరంగంగా చెబుతున్నారు.. జిల్లాలను విభజించిన విషయం బీఆర్ఎస్ మరిచి పోయిందని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. మిగతా బీజేపీ ఎమ్మెల్యేలు సైతం ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు.

## కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల మంజూరు

### - ఏప్రిల్ 1 నుంచి ప్రారంభానికి ఆదేశాలు

**హైదరాబాద్,మార్చి27(తెలుగు వెలుగు):**కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు లైన్ క్లియర్ అయ్యింది. తెలంగాణలో ఏప్రిల్ 1 నుంచి 14 పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఏర్పాటు కానున్న 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో హైదరాబాద్‌లో13, వరంగల్ అర్బన్‌లో ఒక స్టేషన్ ఏర్పాటు- చేయనున్నారు. 2020లో 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు జరిగాయి. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల విభజన, ప్రాంతాలు, బదలాయింపు పనులన్నీ ప్రస్తుతం పూర్తయ్యాయి. దీంతో కొత్త స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి, ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరు హరికిరణ్ ఆమోద ముద్ర వేశారు. కొత్త పోలీస్ స్టేషన్లను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అడిషనల్ కమిషనర్ అజయ్‌రావు.. ఆయా డిప్యూటీ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాలను గుర్తించాలని కమిషనర్ అదేశాలు ఇచ్చారు. కొత్తగా ఏర్పాటు కానున్న ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లకు బంజారా హిల్స్, చిక్కడ్‌పల్లి, గండిపేట్, కొండపూర్, పెద్ద అంబర్‌పేట్ , కూకట్‌పల్లి, అమీన్‌పూర్, హసన్‌పర్తి ఎ-కై-÷-సజ్ పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాల గుర్తింపు పూర్తయింది. అద్దె భవనాలు లభించని మారేడ్‌పల్లి, మీర్‌పేట్, కొంపల్లి, కాప్రా, నాచారం, అల్వాల్ కొత్త ఎ-కై-÷-సజ్ పోలీస్ స్టేషన్లు.. ప్రస్తుతం ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని ప్రత్యేక గదుల్లో ఏర్పాటు కానున్నాయి.

# కక్షసాధింపు చర్యలు తీసుకుంటే జైల్లో ఉండేవారు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే.. వాళు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు. కేటీఆర్, కేసీఆర్‌ను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్షపూరిత రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని రేవంత్ అన్నారు. భారాస మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు- రుణమాఫీ చేసింది. తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్లు- మాఫీ చేశారు. నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8,500 కోట్లకు పైగా అయ్యింది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.26వేల కోట్లు- రుణమాఫీ చేశాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని రైతుబంధు కూడా వేయలేదు. భారాస ఎగవేసిన రైతుబంధు రూ. 7,625 కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని మాజీ సీఎం స్వయంగా బెదిరించారు. మేం మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చాం అని రేవంత్ తెలిపారు.ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్.. వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న రైతులు అందోళన చేయలేదా? అని ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారన్నారు. ప్రాజెక్టు వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ- వేద్దామా? కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసినట్లు నిరూపిస్తాను. నేను భూసేకరణను వ్యతిరేకించలేదు.. పరిహారం చెల్లించాలని ధర్నాలు చేశాను. కమీషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారు. రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి.. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారు. కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని రేవంత్ అన్నారు. అసలు బీఆర్ఎస్‌కు ఉచిత కరెంట్‌తో ఏం సంబంధం.. రాష్ట్రంలో ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33వేల కోట్లు- ఖర్చు చేశాం. బీఆర్ఎస్ పదేళ్లలో చేయని పనులు.. మేం 10 నెలల్లో చేశాం. తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర అప్పు రూ.72వేల కోట్లు-. కార్పొరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేల కోట్లు-. ఈ పదేళ్లలో అప్పులే రూ.3.50లక్షల కోట్లు దాటింది. మేం అధికారంలోకి వచ్చే నాటికి అప్పు రూ.6.69 లక్షల కోట్లు-. ఇతర బకాయిలతో కలిపి రూ.7.05 లక్షల కోట్లు-. పెండింగ్ బిల్లులే రూ.40వేల కోట్లు పెట్టిపోయారు. మేం 15 నెలల్లో రూ.1.58లక్షల కోట్ల అప్పు చేశాం. కొత్తగా చేసిన అప్పులో రూ.1.53లక్షల కోట్లు- పాత అప్పులకే చెల్లించాం. కాళేశ్వరంపై రూ.70,490 కోట్లు అప్పు తీసుకొచ్చారు. కూలిపోయిన ఆ ప్రాజెక్ట్‌కు రూ.5వేల కోట్లకు పైగా చెల్లించాం. గత సీఎం డాక్టర్, ఇంజనీర్, డిజైనర్ నేనే అంటూ కాళేశ్వరం కట్టారు. ఇంజనీర్లు చెప్పినా వినకుండా.. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ కట్టారు. ఏడో వింత అంటే మూడేళ్లకే పనికిరాకుండా పోయింది. ఇప్పుడు నీళ్లు నిలిపితే కూలుతుందని నిపుణులు చెబుతున్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే.. తెలంగాణలో వరి దిగుబడి పెరిగిందని అంటూ కెటిఆర్ పై విరుచుకు పడ్డారు.

# ఐదేళ్లలో 4 లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

(మొదటి పేజీ తరువాయి)

వేతనాల కోసం రూ.26,981 కోట్లు- ఖర్చు చేసినట్టు- కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానా కు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగు ల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లు-ని స్పష్టం చేసింది.2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు- చెల్లింపులు జరిగాయని, 11??? పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లు-గా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లు-గా కాగ్ నివేదికలో వెల్లడైంది.

# వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పలేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ.500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉప్పు - నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. అలాగే కేంద్రం చేస్తున్న అక్రమాలపై నిలదీయాల్సిందేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ హయాంలోనూ కేంద్రంతో సఖ్యతగా ఉన్నా దక్కిందేమీ లేదన్నారు. ఓ స్త్రీ రేపు రా' మాదిరి కాంగ్రెస్ పరిపాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారి లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి కూడా అంతే ఉంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నరు. కానీ అత్తాకోడల్లకు పంచాయతీ పెట్టారు. తులం బంగారం, ఆసరా పెన్షన్ల కోసం అత్తాకోడళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పట్లో ఊర్లల్లో గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా అని.. ఇవాళ వీళ్ల పరిపాలన కూడా అట్లనే ఉంది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా.. మహిళలను కోటీశ్వరులను చేస్తారంటా.. ఎట్ల చేస్తారో తెలియదు కానీ.. 40 శాతం బడ్జెట్‌ను చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది వీళ్ల పాలన అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. పరిపాలన అంటే పంచ్ డైలాగులు కాదు. పరిపాలన అంటే మీరు చెప్పిన కష్టాలన్నీ ఉంటాయి. 2014లో కూడా కష్టాలతోనే ప్రారంభించాం. అన్ని సెట్ చేసుకుంటూ ఇక్కడి దాకా వచ్చాం.. కక్ష సాధింపు లేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. మరి ఎందుకు బీఆర్ఎస్ పథకాలు, ప్రాజెక్టులు రద్దు చేశారు. అప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో టెండర్ అయిపోయింది. కానీ కోపంతో రద్దు చేశారు. ఫార్మా సిటీలు వద్దన్నారు.. ఫార్మా విలేజ్‌లు ముద్దన్నారు. ఏమైంది..? కొడంగల్‌లో ఏం జరిగింది. ఈ విషయంలో సీఎంది తప్పు కాదు.. బిజీగా ఉంటారు. లగచర్లలో ఫార్మా విలేజ్ పెట్టాలనుకున్నప్పుడు మీ సోదరుడితోనో.. మీ నాయకులతో మాట్లాడి ఒప్పించి ఉండాల్సిందే. లగచర్ల రైతుల ధర్నాలు, రాస్తారోకోలు పట్టించుకోలేదు. ఆఖరికి అధికారులు పోతే లొల్లి యింది. దాన్ని మాకు అంటగడితే ఎలా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎవరు ఏమనుకున్నా సరే.. తెలంగాణ జాతిపిత కచ్చితంగా కేసీఆరే.. బూతుపిత రేవంత్ రెడ్డినే అవుతారు అని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎవరో ఏకే47 గురించి చెప్పారు. ఎవరో కాల్చి చంపారంట..? ఏకే47 తో పాటు తుపాకుల గురించి ఆయనకు తెలిసినంత మాకు తెల్వది. తెలంగాణ ఉద్యమంలో ప్రజల మీదకు తుపాకి తీసుకుపోయిన రైఫిల్ రెడ్డి ఆయన. అసలు ఎవరు ఎవర్ని చంపి అధికారం లాక్కున్నారు..? పాపం పాత కాంగ్రెసోళ్లను అందర్నీ ఖతం చేసి ఆయన పదవి లాక్కుని ఇవాళ మమల్ని అంటే ఎలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ అంట.. అట్టర్ ఫ్లాప్ సినిమాకు అట్టహాసంగా శత దినోత్సవం చేసినట్ట- విఫల పాలనకు విజయోత్సవాలు నిర్వహించారు. అని కేటీఆర్ పేర్కొన్నారు.

# మృతదేహాల గుర్తించటానికి టన్నెల్ లోపలికి వెళ్లిన క్యాడవర్ డాగ్స్

(మొదటి పేజీ తరువాయి)

బయటకు పంపిస్తు న్నట్లు వివరించారు. సహాయక సిబ్బందికి అవస రమైన ఆహారం, వసతి, ఆరోగ్య సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నా రు. చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు కేరళకు చెందిన ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్‌ను గురువారం ఉదయం 11 గంటలకు టన్నెల్‌లోకి పంపినట్లు శివశంకర్ వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారి వికాస్ సింగ్, మేజర్ డాక్టర్ విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్‌డీఆర్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్, ఎస్‌డీఆర్‌ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి ఎన్.చంద్ర, హైడ్రా అధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, క్యాడవర్ డాగ్ ప్రతినిధి బృందం తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

### ● వచ్చే నెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం



**నల్గొండ,మార్చి27(తెలుగు వెలుగు):** నకిరేకల్ టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థిని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన డిబార్‌ను రద్దు చేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్‌లను ప్రతివాదులుగా విద్యార్థిని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన విద్యార్థిని టెన్త్ పేపర్ లీకేజీలో వ్యవహారంలో డిబార్ అయింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్‌స్టేసన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. పది పరీక్షల్లో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశా రు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు.

# పరిశ్రమల స్థాపనను అడ్డుకుంటున్న విపక్షం

(మొదటి పేజీ తరువాయి)

సృష్టించేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఆ ఘటన వెనుక బీఆర్ఎస్ నేతలే ఉన్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను రెచ్చగొట్టి భూసేకరణను అడ్డుకున్నారని అన్నారు. ఫార్మా పరిశ్రమల ద్వారా వేలాది ఉద్యోగాలు లభిస్తాయని తెలిసినా, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసేందుకు ప్రతిపక్షాలు అభివృద్ధి ప్రాజెక్టులను అడ్డుకుంటు-న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం పై ప్రతిపక్ష కాంగ్రెస్ హయాంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి నెరవేర్చు తున్నామని, అయితే ప్రతిపక్షాలు ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించడం విడ్డూరంగా ఉందని శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కుదర కుండా ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని ఆయన ఆరోపించారు. అసెంబ్లీలో మరో మంత్రి కోమ టిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఈ అంశంపై స్పందిస్తూ, బీఆర్ఎస్ హయాంలో ఫార్మాసిటీ- కోసం రైతుల భూములను బలవంతంగా లాక్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. ఒకేచోట 144 ఫార్మా కంపెనీలను స్థాపిస్తామని చెప్పిన బీఆర్ఎస్, ఆ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. అయితే అప్పటి ప్రతిపక్ష నేతలుగా తాము ఫార్మాసిటీ-కి వ్యతిరేకంగా పోరాటం చేయలేదని కూడా ఆయన స్పష్టంగా తెలిపారు.

# డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 శాతం 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడానికి నియోజకవర్గాల పునర్విభజనను కేంద్రం వినియోగించుకుంటోంది. రాజకీయాలకు అతీతంగా దీనిపై ఒకే మాటపై నిలబడి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. అందుకే ఇవాళ సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాం అని సీఎం పేర్కొన్నారు.డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ శాపం కాకూడదన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదని, ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలన్నారు. పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదని, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గ పునర్విభజన చేయాలన్నారు. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కూడా పునర్విభన 25 ఏండ్లు వాయిదా వేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే ఆలోచన సరికాదు. కేంద్రమే నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి అంటున్నారు. కేంద్రానికి తెలంగాణసభ నుండి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నామని శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగేలా కేంద్రం వ్యవహరిస్తే ఖచ్చితంగా మనం ఎదుర్కోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేశాయి. ఇకపోతే ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలను పునర్విభజన చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మనపై వివక్ష చూపుతోందని 11 ఏళ్లుగా ఈ అంశాన్ని తొక్కిపెట్టిందని అన్నారు. 2026 జనాభా లెక్కింపు తర్వాతే చేపడతామని ఆనాడు పార్లమెంట్లో తాను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. జమ్మూ కాశ్మీర్లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారు. సిక్కింలో 2018లో కేబినెట్ రిజల్యూషన్ పాస్ చేసి ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన పక్రియ కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ప్రజల ముందుంచేందుకే సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టామని సిఎం అన్నారు. రాజకీయాలకు అతీతంగా పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిద్దాం. అవసరమైతే పోరాటబాట పడుదాం. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అందరూ ఒకే మాటపై ఉండాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని తీర్మానం చేశారు. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ వస్తున్నాయి. ఉత్తర్ ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# అక్రమ గృహ నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు

- బిల్లులు చెల్లించని చేతకాని ప్రభుత్వం
- బీజేపీ సీనియర్ నాయకుడు సర్పంచ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలాచారి



సర్పంచుల పదవీకాలం పూర్తి అయి15నెలలు పూర్తి కావస్తున్నా వారికి బిల్లులు చెల్లించని అసమర్థ ప్రభుత్వం గద్దెదిగాలని అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేవని బీజేపీ జిల్లా ఉపాధ్య క్షుడు సర్పంచుల సంఘం రాష్ట్ర నాయకులు కమ్మరి భూపాలాచారి అన్నారు. ఈరోజు ప్రజాస్వామ్య బద్దంగా సర్పంచ్ ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మాజీ సర్పంచ్ లు ఉద్యమానికి పిలుపునిస్తే ఈ చేతకాని దద్దమ్మ ప్రభుత్వం ఎక్కడి వాళ్ళను అక్కడ గృహ నిర్బంధం చేయడం హేయమైన చర్య అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లిందనీ రానున్న కాలంలో బీజేపీ ఏ ప్రత్యామ్నాయ పార్టీ అని అన్నారు.

# డంపింగ్ యార్డ్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల:** గుమ్మడిదల మండలం నల్లవల్లి ప్యారానగర్ లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగదని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ వల్ల పర్యావరణ, ఆరోగ్యం సమస్యలు పెరుగుతాయి. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా గుమ్మడిదల మండల కేంద్రంలో మండల ప్రజలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 51 రోజుకు చేరుకుంది. రిలే నిరాహార దీక్షలో టెంట్ హౌస్ ఫ్రెండ్స్ దీక్షకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ చిమ్ముల జయపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ రాష్ట్ర రైతు సంఘాల సమైక్య మాజీ అధ్యక్షులు మంద బలరాంరెడ్డి, సిపిఐ నాయకులు దోమడుగు బాల్రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి మాజీ అధ్యక్షులు పోచుగారి మోహన్ రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్రెడ్డి, కాలకంటి రవీందర్ రెడ్డి, ముత్యాల రవీందర్ రెడ్డి, బుచ్చగారి బాల్రెడ్డి, ఆలేటి వెంకటరెడ్డి, జేఏసీ నాయకులు మంద భాస్కర్ రెడ్డి, ఎస్. జైపాల్ రెడ్డి, బుచ్చగారి రాంరెడ్డి, ఆంజనేయులు, చంద్రారెడ్డి, సాయి ప్రతాప్, సుధాకర్ రెడ్డి, రమణారెడ్డి, అంజి గౌడ్, యాదగిరి, అయూబ్, తుడుం రవి, బిక్షపతి రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, నర్సింలు, యాదిరెడ్డి, లక్ష్మణ్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్న ప్రభుత్వం

- సిసి రోడ్డు నిర్మాణం పట్ల ఎమ్మెల్యే శంకర్ కు ధన్యవాదాలు
- అయ్యవారిపల్లి కాంగ్రెస్ యువ నాయకుడు భరత్ సింహారెడ్డి





గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో సహకరిస్తుందని అయ్యవారిపల్లి గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు భరత్ సింహారెడ్డి తెలిపారు. గ్రామంలో 200 మీటర్ల పొడవు 20 ఫీట్ల వెడల్పు భారీ సిసి రోడ్డును నిర్మాణం చేయడం పట్ల స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సుమారు 14 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్నట్లు భరత్ సింహారెడ్డి తెలిపారు. గ్రామంలో ఎంతోకాలంగా సమస్యగా ఉన్న ఈ రోడ్డు విషయంలో ఎమ్మెల్యే శంకర్ కల్పించుకుని ప్రజల మౌలిక అవసరాల నిమిత్తం రోడ్డును మంజూరు చేసి నిర్మిస్తున్నందుకు భరత్ సింహారెడ్డి ఎమ్మెల్యే శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు

# వైసిపి నుండి టిడిపిలో చేరిక





**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి మండలం రామేశ్వరం ఉప సర్పంచ్ దుళ్ళ వీర వెంకట సత్యనారాయణ తో పాటు మరికొందరు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు.గురువారం అనపర్తి మండలం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి సమక్షంలో దుళ్ళ వీర వెంకట సత్యనారాయణ, వార్డు సభ్యులు వానపల్లి శివగంగ, మహాలక్ష్మి ఆలయ చైర్మన్ కోలాలోవ ప్రసాద్ పార్టీలో చేరగా నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ నల్లమిల్లి మనోజ్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నురుకుర్తి వెంకటేశ్వరరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రామేశ్వరం గ్రామ ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# సూర్యనారాయణ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు: మాజీ ఎమ్మెల్యే సత్తి





**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ద్వారంపూడి సూర్యనారాయణ రెడ్డి(చిన హంస )2014 నుండి పార్టీ అభివృద్ధికి చేసిన కృషి,అందించిన సేవలు అపారమని పార్టీ నేతలు, కార్యకర్తలతో మంచి సత్సంబంధాలు కొనసాగించి పార్టీ బలోపేతానికి కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.గురువారం అనపర్తి వైసిపి కార్యాలయంలో పెదపూడి మండలం గొల్లల మామిడాడ కు చెందిన సూర్యనారాయణ రెడ్డి మృతికి సంతాపం తెలుపుతూ ఏర్పాటు చేసిన సభలో మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ చినహంస మృతి పార్టీకి, వ్యక్తిగతంగా నాకు తీరని లోటని పేర్కొన్నారు.కాగా రాష్ట్ర వైసిపి ప్రచార విభాగం నేత మండ రాజారెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అనపర్తి మండల కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, పార్టీ పెదపూడి మండల కన్వీనర్ గుత్తుల రమణ, మాజీ జెడ్పీటిసి సత్తి భగవాన్ రెడ్డి, ఇంకా పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాశరావు పుట్టినరోజు వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లీ బీజేపీ సీనియర్ నాయకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు పుట్టినరోజు వేడుకలు కూకట్పల్లి బీజేపీ కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్షణపల్లి సూర్యరావు ఈ వేడుకల్లో పాల్గొని సూర్యప్రకాష్ రావుని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చౌదరి సూర్యారావు, జి పాపారావు, డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు కట్ట శంకర్ రెడ్డి విశాల్ సాగర్, మంజునాథ్, క్రాంతి, నరేష్, నాగశెట్టి, శ్రీధర్, రమేష్, సూరిబాబు, అఖిలేష్, కొండప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన కృష్ణారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు కూకట్పల్లి ప్రాంతానికి చెందిన పలువురు ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకొనగా మంజూరైన చెక్కులను గురువారం పంపిణీ చేశారు. కూకట్పల్లిలోని క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు చేతుల మీదుగా కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ కు చెందిన బండారు సూర్య ప్రకాష్ కు సి.యం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల చెక్కును, మహమ్మద్ పీర్ అహ్మద్ కు మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. కూకట్పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్నా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, మరియు ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి







**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 27:** నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల పరిధిలోని కమలాపూర్ గ్రామంలో గురువారం రోజున నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నా చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి మరియు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముందుగా వారు విగ్రహావిష్కరణ చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలను వేసి వారిని స్మరించుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ మన దేశం కోసం రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే ఒక గొప్ప వ్యక్తిగా నిలిచారని వారు చేసిన సేవలు మనం



ఎప్పుడు మరచిపోనివని కానీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మరియు బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని కించపరిచే విధంగా పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును ప్రజల గమనించాలని బిజెపి చేస్తున్న కుట్ర రాజకీయాలను తిప్పి కొట్టాలని వారు అన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం అందరం కలిసికట్టుగా పోరాటం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి రాకేష్ శేట్కార్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జై భీమ్ ఆర్మీ సభ్యులు,కమలాపూర్,మరియు మానూర్ మండల ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మెగా పవర్ స్టార్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు...

- మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జనసేన నాయకుడు ప్రేమ కుమార్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మెగా పవర్ స్టార్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు ఏపిహెచ్బి కాలనీలో గురువారం ఘనంగా జరిగాయి. కెపిహెచ్బి కాలనీ 3వ ఫేస్ మంజీరా, లులూ మాల్ ప్రక్కన గల శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం లో అఖిల భారత రామ్ చరణ్ యువత నిర్వాహకులు సందీప్ ధనపాల్ , అరవింద్ చెర్రీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగ కూకట్‌పల్లి నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, ప్రత్యేక అతిథిగా ఆల్ ఇండియా చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు, చిరంజీవి బ్లడ్ బ్యాంక్ మేనేజర్ రవణం స్వామి నాయుడు హాజరై మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతు మెగాస్టార్ చిరంజీవి రక్త దానం, నేత్రదారం ద్వారా ఇతరులకి ప్రాణదానం చేయవచ్చని సేవా దృక్పథంతో చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ని ప్రారంభించారని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వలన ఇతరులకు ప్రాణం పోసిన వారవుతారని, ప్రపంచంలోనే తయారు కాని వస్తువు ఏదైనా ఉందంటే అది కేవలం రక్తం మే అన్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 40వ పుట్టినరోజు సందర్భంగ చిరంజీవి స్ఫూర్తితో రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన యువకులు సందీప్, అరవింద్ లను అభినందించి, రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు, కలిగినిడి ప్రసాద్ , పులగం సుబ్బు , యాళ్ళ శిరీష, మెగా అభిమానులు ఊచా రాంబాబు, నూతి రాంబాబు ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# అనపర్తిలో ఘనంగా "కార్పెంటర్స్" డే వేడుక

**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు గోపిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కార్పెంటర్స్ డే పురస్కరించుకుని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్పెంటర్స్ ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ పురవీధుల్లో వాహనంపై ఊరేగారు. ఈ సందర్భంగా అధికారులను, అధికార పార్టీ నేతలను కలిసి కార్పెంటర్ల సమస్యలు పరిష్కారించాలని అభ్యర్థించారు. కార్పెంటర్లు కూటమి నేతలను కలిసిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి,మల్లిడి ఆదినారాయణ రెడ్డి, మామిడిశెట్టి శ్రీను, అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొబ్బిలి బుచ్చయ్య, కార్యదర్శి గాజుల వెంకట మహేష్, కోశాధికారి షేక్ నాగూర్ బాబు,సభ్యులు పాల్గొన్నారు.



## కంగ్టి మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయం డోర్‌కు మీడియా నో ఎంట్రీ స్టిక్కరు




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి మార్చి 27:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి తాహసీల్దార్ కార్యాలయంలో “”పత్రికా ప్రతినిధులు ముందుగా అనుమతి లేకుండా కార్యాలయంలోకి అనుమతించబడరు”’’ అనే స్టిక్కర్ను”’’ ఏర్పాటు చేయడం వివాదాస్పదంగా మారింది. ఈ విషయంపై స్పష్టత కోరేందుకు వెళ్లిన విలేకరులకు ఊహించని అనుభవం ఎదురైంది. స్థానిక పాత్రికేయులు ఈ నిర్ణయంపై తాహసీల్దార్ నజీమ్ ఖాన్ ను వివరణ కోరేందుకు వెళ్లగా, ఆయన మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. అంతేకాకుండా, కంగ్టి పోలీస్ స్టేషన్కు వెళ్లి పాత్రికేయులను స్టేషన్కు రప్పించాలని పోలీసులకు ఆదేశించినట్లు సమాచారం.**పాత్రికేయుల ఆగ్రహం...** ఈ నిర్ణయాన్ని స్థానిక మీడియా ప్రతినిధులు తీవ్రంగా వ్యతిరేకించారు. “ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత తప్పనిసరి. ప్రజలకు సమాచారం అందించడమే మా బాధ్యత. కానీ, మీడియాను అడ్డుకోవడం, స్టేషన్కు పిలిపించడం ప్రెస్ ఫ్రీడమ్ పై దాడి చేసినట్లే” అని ఓ విలేకరి ఆగ్రహం వ్యక్తం చేశారు.**ఆర్డీవో అశోక్ చక్రవర్తి వివరణ...** కంగ్టి తాహసీల్దార్ కార్యాలయంలో మీడియా ప్రవేశంపై ఆంక్షలు విధిస్తూ స్టిక్కర్లు అతికించడం పూర్తిగా తాహసీల్దార్ అబ్దుల్ నజీబ్ ఖాన్ స్వతంత్ర నిర్ణయం. ఇలాంటి నిబంధనలకు భారత రాజ్యాంగంలో ఎలాంటి మద్దతు లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత ఉండాలి, ప్రజలకు సమాచారం అందుబాటులో ఉండాలి. ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటాం అని అన్నారు.

## ఆధ్యాత్మిక జీవితమే గొప్పది

**● షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కెపి ● కొత్తపేటలో ఘనంగా ఇఫ్తార్ విందు ● కొత్తపేట మస్జిద్, డి ఓ డి ఎడ్యుకేషనల్ సొసైటీలలో ఇఫ్తార్**

**● హాజరైన మధురపురం మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి, మధు తదితరులు**






**షాద్ నగర్:** సమాజంలో ఆధ్యాత్మిక జీవితమే ఎంతో గొప్పదని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.డి ఖాజాపాషా (కేపీ) అన్నారు. కేశంపేట మండలం కొత్తపేట గ్రామంలో గురువారం సాయంత్రం గ్రామ మసీదులో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న డిఓడి ఎడ్యుకేషనల్ సొసైటీ విద్యార్థులకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందు వల్ల అందరిలో ఆత్మీయత ఆప్యాయత ఐక్యమత్యం వర్ధిల్లుతుందని అన్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ఎంతో కఠినమైన నియమాలతో ఉపవాస దీక్షలు చేపట్టడం వారిలోని భక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. కొత్తపేట గ్రామంతో తనకు విడదీయలేని ఆత్మీయత అనుబంధం ఉందని జర్నలిస్టు కేపీ తెలిపారు. డి ఓ డి ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకుడు రఫిక్ సేవలను కూడా ఈ సందర్భంగా అభినందించారు. ఎంతోమంది నిరుపేద అణగారిన విద్యార్థులకు ఉచితంగా హాస్టల్ సౌకర్యం కల్పించి ప్రభుత్వ విద్యను, మరోవైపు అరబి విద్యను అందిస్తూ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా విద్యను అందించడం ఎంతో గొప్ప విషయమని వారి సేవలను కొనియాడారు. స్థానిక మస్జిద్ లో ఇఫ్తార్, ప్రార్థనలు నిర్వహించిన అనంతరం డిఓడి ఎడ్యుకేషనల్ సొసైటీలో విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఉస్మాన్, ఖలీల్, మెహరాజ్, సలీం, వాహెబ్, రఫీ, వాహిద్ అదేవిధంగా మధురపురం మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, పాడిగడ్డ రాజశేఖర్ రెడ్డి, యువ నాయకుడు మధు తదితరులు హాజరయ్యారు.

## సిఎస్ఆర్ నిధులతో పట్టిన పనులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పై కలెక్టర్ సమీక్ష సిఎస్ఆర్ నిధులతో జిల్లాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సిఎస్ఆర్ నిధుల వినియోగం పనుల పురోగతిపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో సి ఎస్ ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రిలో అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల మెరుగు కోసం వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం ప్రహరీ గోడల నిర్మాణం మంచినీటి సరఫరా సదుపాయాల కల్పన, ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన అధునాతన పరికరాల కొనుగోలు ఆసుపత్రుల భవనాల మరమ్మత్తులు పేషంట్ల అదనపు బెడ్ల ఏర్పాటు అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి చిన్నారుల కోసం బొమ్మల ఏర్పాటు భవనాలకు పెయింటింగ్ పరిశుభ్రత వాతావరణం కల్పించడం తదితర అవసరాల కోసం సిఎస్ఆర్ నిధులు జిల్లాలో కేటాయించినట్లు తెలిపారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 25 కోట్ల సిఎస్ఆర్ నేతలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు వాటిని వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు జిల్లా సమగ్ర అభివృద్ధికి జిల్లాలోని పరిశ్రమల యజమానులు సహకరించాలని కోరారు. పరిశ్రమల యజమాన్యాల సహకారంతో జిల్లాలో 2025-26 సంవత్సరానికి సంబంధించి సిఎస్ఆర్ నిధుల వినియోగాన్ని మరింత ప్రణాళికాబద్ధంగా చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పాఠశాలలు, వసతి గృహాలు, ఆసుపత్రుల అవసరాలను గుర్తించి, ముందస్తుగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు, జిల్లాలోని పరిశ్రమల యజమానులు, ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న ముస్లిం సిబ్బందికి ఇఫ్తార్ విందు..

**● జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ముస్లింలా పవిత్ర మాసం రంజాన్ అని, రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో, నిష్టగా ఉపవాస దీక్ష చేస్తారని, ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొమ్మిదవ నెల అయిన పవిత్ర రంజాన్ మాసంలో రోజువారీ ఉపవాసాన్ని ముగించడానికి, సూర్యాస్తమయం తర్వాత మగ్రిబ్ ప్రార్థన అనంతరం తీసుకునే భోజనమే ఇఫ్తార్.. అని అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఈ రోజు తేది: 27.03.2025 నాడు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్ నందు జిల్లా పోలీసులకు ‘దావత్-ఇ-ఇఫ్తార్’ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ విందులో జిల్లా పోలీసు అధికారులతో పాటు ముస్లిం సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని, ఉపవాస దీక్ష ను విరమింపజేశారు. జిల్లా ఎస్పీ గారి వెంబడి అదనపు.ఎస్పీ ఎ.సంజీవరావ్, నయిమోద్దీన్ ఇన్స్పెక్టర్స్, ఎస్బీ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, ఆర్.ఐ. రామ రావ్, ముస్లిం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇస్తారు విందు కార్యక్రమంలో పాల్గొన్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి కి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మహ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, అబ్దుల్ రహీం, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉపవాస దీక్షలో ఉన్నటువంటి ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఖర్జూరం తినిపించి ఉపవాసాన్ని విరమించారు.

## ఇంటి పన్ను వసూలుకు 30 తుది తేదీ: ఇవోపిఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఈ నెల 30 లోపు మిగిలిన ఇంటి పన్ను వసూలు చేసి బ్యాంకులో జమ చేయాలని మండల విస్తరణ అధికారి ఎంఎస్ఎన్ రెడ్డి ఆదేశించారు.గురువారం పెదపూడి పంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్ తో ఎంఎస్ఎన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఏప్రియల్ ఒకటిన పంపి ణీ చేసే సొమ్ము జాగ్రత్తగా డ్రా చేసి పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఇంకా పలు విషయాలు వెల్లడించి అవన్నీ వేగవంతం,సమర్ధవంతగా నిర్వహించాలని ఇవోపిఆర్డి ఎంఎస్ఎన్రెడ్డిసూచించారు.జూనియర్అసిస్టెంట్బెనర్జీ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట పట్టణంలో ని ముర్షద్ దర్గా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రాంరెడ్డి, సదాశివపేట పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, సిద్ధన్న, మాజీ కౌన్సిలర్ లు ప్రసన్న శంకర్ గౌడ్, నాగరాజుగౌడ్, గుండు రవి , బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పట్నం సుభాష్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ సదకుల కుమార్, వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ నాయకులు వీరన్న స్వామి, రఘు, మైనార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ వాజిత్, చోటు బాయ్, సజ్జి, వసీం, వాజిత్, సాబే ర్, షకీల్, నవ్వేత్, నవ్షిత్, మజీద్ తదితరులు మైనార్టీ సోదరులు పాల్గొన్నారు

## గోర్-బోలి ఒక భాష మాత్రమే కాదు.. అది బంజారా ప్రజల హృదయం

**● ఆదివాసి గిరిజన కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్, షాద్ నగర్ సీనియర్ నేత రఘు నాయక్ ● అసెంబ్లీ చారిత్రక నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిరిజన ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ చర్చల సందర్భంగా గోర్ బోలి (లంబాడా) భాషకు తెలంగాణ అసెంబ్లీ చారిత్రక నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని ఆదివాసి గిరిజన కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్, షాద్ నగర్ సీనియర్ నేత పి. రఘునాయక్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోర్ బోలి ( లంబాడా ) భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చేందుకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డికి గిరిజన ఆదివాసీలు ఏళ్లపటికి రుణపడి ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. భాష పరిరక్షణలో మరో కీలక ముందడుగు వేయడం శుభపరిణామం అని రఘు తెలియజేశారు.ఈ నిర్ణయం లంబాడా భాషాబిమానులకు ఎంతో గర్వకారణం అని వారు పేర్కొన్నారు. ఈ చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ఎంతో ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. గోర్-బోలి ఒక భాష మాత్రమే కాదు.. అది బంజారా ప్రజల హృదయం , ఆత్మ వంటిదన్నారు. దేశంలో పలు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 12 నుంచి 16 కోట్ల మంది బంజారాలను 8వ షెడ్యూల్ లో చేర్చాలని చాలాకాలంగా గిరిజన ప్రజలు డిమాండ్ చేస్తున్నారని, వారి అభిప్రాయాలను, మనోభావాలను అర్థం చేసుకొని వారి హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేయడం హర్షణీయమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులకు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు



## శంకర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌ను సన్మానించిన లిటిల్ స్టార్ స్కూల్ కరస్పాండెంట్ సంజిత్ కుమార్

**తెలుగు వెలుగు మార్చి 27:** శంకరపల్లి మార్కెటింగ్ డైరెక్టర్ గా నియమితులైన ఎండి సర్తజ్ కు సన్మానించిన లిటిల్ స్టార్ స్కూల్ కరస్పాండెంట్ సంజిత్ కుమార్ ,



## బైరెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**నంద్యాల ప్రతినిధి :** ఆళ్లగడ్డ మండలం పాత కందుకూరు గ్రామానికి చెందిన బి. క్రిష్ణవేణి అను భాధితురాలికి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 49,665 వేల చెక్కును మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆశ్రయించిన బాధితురాలు క్రిష్ణవేణికి సీఎం చంద్రబాబు వెంటనే మంజూరు చేసిన చెక్కును తాను అందజేయడం జరిగిందని అన్నారు. తన ఆసుపత్రి వైద్యం కోసం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరమ్మ స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించడం సంతోషం అని ఎంపీ బైరెడ్డి శబరమ్మకు ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు.

## ఆధ్యాత్మిక , పౌరాణిక విషయాలపై పోటీ పరీక్షలో పాల్గొన్న విజేతలకు నగదు బహుమానం...

**చాగలమర్రి ప్రతినిధి:** చాగలమర్రి మండల కేంద్రం లోని శ్రీ వాసవి డిగ్రీ కళాశాలలో 23వ తేది ఆదివారం ఉదయం 10గంటలకు నియోజకవర్గస్థాయిలో ఆధ్యాత్మిక , పౌరాణిక , విషయాలపై పోటీలు నిర్వహించారు.పోలిశెట్టి మాట్లాడుతూ 108ప్రశ్నలకు ఖాళీలను పూరించే పద్ధతిలో పరీక్షా పెట్టామని తెలిపారు.అయ్యపు సుబ్రమణ్యం మాట్లాడుతూ మహాభారతం , భాగవతం , పురాణ విశేషాలపై పరీక్ష నిర్వహించామని దాదాపుగా 29 మంది ఈ పరీక్షకు హాజరు అయ్యారని తెలిపారు. విజేతలైన వారికి గురువారం ఉదయం 10గంటలకు మొదటి బహుమతి పి.వి.జశ్వంత్ కు ?5,116 వేముల పోలిశెట్టి అందించారు. రెండో బహుమతి సత్యావతికి ?2,516 బైసాని మురళీకృష్ణ అందించారు . మూడో బహుమతి నాగేశ్వరమ్మ ?1,516 బొడ్డు రవీంద్రా రెడ్డి అందించారు. నాల్గవ బహుమతి జి.ఆంజనేయ రెడ్డి కి ?1,116 అయ్యపు సుబ్రమణ్యం నగదు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి డిగ్రీ కళాశాల యాజమాన్యం , విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## 30,31వ తేదీల్లో సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో సేవలు.....



**అవుకు ప్రతినిధి:** ఈనెల 30 మరియు 31వ తేదీలలో సబ్ రిజిస్టర్ కార్యాలయాలు పనిచేస్తాయి అని అవుకు సబ్ రిజిస్టర్ రాముడు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు 2024 2025 ఆర్థిక సంవత్సరానికి చివరి రోజులైనా 30 ఆదివారం ఉగాది మరియు 31వ తేదీ సోమవా రము రంజాన్ పండుగల సందర్భంగా సెలవు రోజులు అయినప్పటికీ ప్రభుత్వ ఆదేశాల మేరకు సబ్ రిజిస్టర్ కార్యాలయాలో సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. కావున క్రయ,విక్రయదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## త్రైత సిద్ధాంతం క్యాలెండర్ ఆవిష్కరించిన చల్లా....




**అవుకు ప్రతినిధి:** త్రైత సిద్ధాంతం 2025వ సంవత్సరం నూతన క్యాలెండర్ ను అవుకు ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, వైసీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డిలు ఆవిష్కరించారు. చల్లా కార్యాలయంలో గురువారం ప్రబోధానంద యోగీశ్వరుల శిష్యులు అవుకు ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, వైసీపీ ముఖ్య నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, చేతుల మీదుగా నూతన సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా త్రైత సిద్ధాంతం 2025వ సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం నూతన క్యాలెండర్ను పట్టణ మాజీ ఉపసర్పంచ్ చల్లా విజయ భాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పట్టణ మాజీ ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిలకు నూతన సంవత్సర క్యాలెండర్ను అందించారు.జయ నాగేంద్రప్రసాద్, శ్రీనివాసులు, చంద్రమోహన్, నరేంద్ర, జయన్న, ప్రసాద్లు పాల్గొన్నారు.



# సెర్ప్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు:రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి సంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ కేటాయించడం రాష్ట్రానికె ఆదర్శం. సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, డిఆర్డిఓ జ్యోతి తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ



వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు ఫింఛన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు.సంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ కేటాయించడం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని, అదే మాదిరిగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో భూమి సేకరణ చేపట్టాలని అధికారులకు ఆయన తెలిపారు.మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, డి.ఈ.ఓ వెంకటేశ్వర్లు, అదనపు డిఆర్డిఓ జంగారెడ్డి, జి జి హెచ్ సూపరింటెండెంట్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం క్షేత్రంలో.. ఉగాది మహోత్సవాలకు శ్రీకారం












- **లోకాకళ్యాణార్థమై రుద్రహోమం, చండీహోమం**
- **అమ్మవారికి విశేషాకుంకుమార్చనలు, నవావరణార్చనలు**
- **రాత్రి స్వామివార్లకు భృంగి వాహనసేవ, అమ్మవారికి మహాలక్ష్మి అలంకారం సేవలు**
- **ఈనెల 30వ తేది ఉగాది పంచాంగం**

**శ్రీశైలం ప్రతినిధి:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఉగాది బ్రహ్మోత్సవాలకు గురువారం కార్య నిర్వాహణాధికారి వివిధ కార్యక్రమాలకు వివిధ పూజలకు శ్రీకారం చుట్టారు. భూమండలానికి నాభిస్థానమైన శ్రీభ్రమరాంభ మల్లికార్జున స్వామివార్ల సన్నిధానం శ్రీశైల మహాక్షేత్రంలో ఉగాది మహోత్సవాలకు శాస్త్రోక్త పూజలతో శ్రీకారం చుట్టారు. కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు దంపతులు, స్థానాచార్యు లు, ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, వేదపండితులు యాగశాల ప్రవేశం చేసి విఘ్నేశ్వర పూజ నిర్వహించి ఉగాది మహోత్సవాల ప్రత్యేక పూజలను వేదమ ంత్రోచ్చారణలతో మంగళ వాయిద్యాల నడుమ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి శివసంకల్పం, గణపతి పూజ, పుణ్యాహవచనం, చండీశ్వర పూజ, కంకణం పూజ, కంకణం ధారణ, అఖండస్థాపన, వాస్తుపూజ, వాస్తుహోమం, నవగ్రహ మండపారాధన, పంచావరణార్చన, రుద్రకళశస్థాపన మూలమంత్ర అనుష్టాన కార్యక్రమాలు నిర్వహించారు. మల్లికార్జున స్వామి భ్రమరాంబిక అమ్మవార్లకు దీక్షావస్త్రాలకు, కంకణాలకు విశేషపూజలు చేసిన అనంతరం వేదపండితులు, అర్చకులు, భజంత్రీలకు సంబంధిత ఆలయ సిబ్బందికి ప్రధానార్చకులు దీక్షావస్త్రాలను అందజేశారు. ఐదు రోజుల పాటు విశేష పూజలతో, ప్రత్యేక వాహన సేవలు, అమ్మవారికి అలంకారసేవలు నిర్వహించి అత్యంత వైభవంగా గ్రామోత్సవం నిర్వహిస్తామని కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఉగాది మహోత్సవాల్లో భాగంగా శ్రీశైలంలో ఉభయ దేవాలయాల్లో స్వామివార్లకు అనునిత్యం జరిగే కైంకర్యాలన్నీ యధావిధిగా జరుగుతాయని, లోకాకళ్యాణార్థం స్వామివార్లకు రుద్రహోమం, చండీహోమం, అదేవిధంగా అమ్మవారికి విశేష కుంకుమార్చన,







నవావరణార్చనలు, నిర్వహించి రాత్రి స్వామివార్ల కు భృంగి వాహన సేవ, అమ్మవారికి మహాలక్ష్మి అలంకారం సేవ జరిపి క్షేత్రమాడవిధులలో గ్రామోత్సవం నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ గ్రామోత్సవంలో పలు జానపదకళారూపాల ప్రదర్శన నిర్వహిస్తామని ఉత్సవాల ఐదు రోజులు స్వామి, అమ్మవార్లకు వాహన సేవలు, అలంకార సేవలు జరుగుతాయని కార్యనిర్వహణాధికారి పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామి అమ్మవార్లకు భృంగి వాహనం కార్యక్రమాలతో పాటు ఉత్సవమూర్తుల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.. అమ్మవారి ఉత్సవమూర్తి మహాలక్ష్మి అలంకారం బ్రహ్మోత్సవ కార్యక్రమం నిర్వహించారు. చతుర్భుజాలు గల ఈ దేవి అమ్మవారి రెండు చేతులతో పద్మాలను క్రింది చేతులతో కుడి వైపున అభయ హస్తం ఎడమవైపు వరముద్రతో దర్శనం ఇచ్చారు . అదేవిధంగా గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం చెక్కభజన, రాజభటుల వేషాలు, కేరళ చండీ నేతల వేషాలు, కొమ్ముకొయ్య నృత్యము, వీరభద్ర డోలు, కనిత, కర్ణాటక డోలు కాలిక నృత్యం, జానపద పగటి వేషాలు, నృత్యం, చిడతల శంఖము, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం గిరిజన చెంచు నృత్యం తదితర బ్రహ్మోత్సవాల కళారూపాలను ఏర్పాటు చేశారు

# మంత్రివర్గ విస్తరణలో బీసీలకు 42% మంత్రి పదవులను కేటాయించాలి

- త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు బీసీలకు అవకాశం కల్పించాలి
- బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**హనుమకొండ, మార్చి 27 :**విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం వాటా కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో కూడా 42 శాతం వర్తింపచేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లుగానే..మంత్రివర్గ విస్తరణలో సైతం బీసీల జనాభా ప్రాతిపదికన మంత్రి పదవులను కేటాయించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో బీసీలు 56 శాతం ఉంటే.. బీసీలకు గత మంత్రివర్గ విస్తరణలో ఇద్దరికి మాత్రమే అవకాశం కల్పించి, 5 శాతం ఉన్న రెడ్లకు మాత్రం నలుగురికి అవకాశం కల్పించారన్నారు. ప్రస్తుతం చేపట్టబోయే నాలుగు మంత్రివర్గ విస్తరణలో మళ్లీ రెడ్లకు రెండు, బీసీలకు కేవలం ఒక్కటి మాత్రమే కేటాయిస్తామని లీకులు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని వేణుగోపాల్ గౌడ్ ప్రశ్నించారు. త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో బీసీలకు ముగ్గురికి అవకాశం కల్పించి బీసీల పైన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

# అసెంబ్లీలో ఎస్సారెస్పీ కెనాల్ కాలువ మీద క్వశ్చన్ అవర్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే నాగరాజు




**హనుమకొండ, మార్చి 27:**అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా.. గురువారం క్వశ్చన్ అవర్ లో ఎస్సారె-స్పీ కెనాల్ కాలువ సమస్యపై వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడారు.ఎస్సారెస్పీ డిబిఎం 48 ప్రధానంగా కాకతీయ కెనాల్ ను గతంలో మంత్రిగా కడియం శ్రీహరి పని చేసినప్పుడు కెనాల్ ప్రారంభించడం జరిగింది. ఈ కెనాల్ ద్వారా ఒక నా వర్ధన్నపేట నియోజకవర్గమే కాకుండా మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల వరకు సుమారు 1లక్ష 50 వేల ఎకరాల సాగు నీరు అందుతుంది. కాబట్టి దీనిని రీ జనరేషన్ చేయవలసిన బాధ్యత మన మీద ఉందని, ఎందుకంటే గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కెనాల్ కాలువలో పూడిక కాదు కదా శుభ్రం కూడా చేయలేదు. దీని వల్ల కెనాల్ కి నీరు విడుదల చేసినప్పుడు నీరు అంతా పక్కదారి పట్టి వృధా అవుతూ చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. కావున మీ ద్వారా సంబంధిత గౌరవ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కోరారు.

# రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బాగం ఎన్నిక

- రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యం



**ఖమ్మం, మార్చి 27 :** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులుగా తిరిగి బాగం హేమంతరావు ఎన్నికయ్యారు. నిజామాబాద్లో ఈనెల 25, 26, 27 తేదీల్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో హేమంతరావును తిరిగి రెండవ సారి రాష్ట్ర అధ్యక్షునిగా మహాసభఎన్నుకుంది. నేలకొండపల్లి మండలం ముటాపురం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన హేమంతరావు విద్యార్థి, యువజన ఉద్యమాలలో చురుకైన పాత్ర నిర్వహించారు. విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షునిగా, కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన హేమంతరావు సుదీర్ఘ కాలం సిపిఐ ఉమ్మడిజిల్లా కార్యదర్శిగా అవశేష ఖమ్మంజిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా, జాతీయ సమితి సభ్యులుగా పనిచేస్తున్నారు. రైతాంగ సమస్యలపై ప్రత్యేకించి వ్యవసాయ రంగంపై పూర్తి అవగాహన కలిగిన హేమంతరావు రైతు సంఘం అధ్యక్షునిగా ఎన్నిక కావడం అభినందనీయం. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పక్షాన రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామన్నారు. మోడీ పాలనలో వ్యవసాయ రంగం వివక్షకు గురైందని రైతాంగ ఉద్యమాలను అణిచివేసేందుకు తప్ప సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం లేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర ప్రకటించడంతో పాటు గిట్టుబాటు ధర కోసం వ్యవసాయోత్పత్తులకు మార్కెటింగ్ కల్పన కోసం వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేతృత్వంలో పోరాడతామని హేమంతరావు తెలిపారు. ఖమ్మంజిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు దొండపాటి రమేష్ మిడికంటి వెంకట రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# సిడియు ఫార్మసి విభాగంలో బేగంకు డాక్టరేట్



**హనుమకొండ, మార్చి 27** :మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ లో గల చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఫార్మసీ విభాగం పరిశోధకురాలు బేగం కు యూనివర్సిటీ గురువారం డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ మేరకు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య బోయిని రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఐసోలేషన్ అండ్ క్యారెక్టర్జేషన్ ఆఫ్ ఆంటీ ఆక్సిడెంట్ ప్రిన్సిపాల్ అండ్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ ఆంటీ కాన్సర్ ఆక్టివిటీ ఆఫ్ పాలి హెర్బల్ బై ఇన్ విట్రీ అండ్ ఇన్వైవ్ మెథడ్స్ అనే అంశంపై డాక్టర్ కంజర్ల నరసింహ పర్యవేక్షణలో పిహెచ్ డి పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఛాన్సర్ డాక్టర్ సిహెచ్ వి పురుషోత్తం రెడ్డి, సీఈఓ సాత్విక రెడ్డి, వాయిస్ ఛాన్సర్ ఆచార్య శంకర్ లింగం, రిజిస్టర్ ఆచార్య ఎం రవీందర్, డిన్ రీసెర్చ్ ఆచార్య క్రిస్టోఫర్ రూబెన్, ఫార్మసీ డిన్ ప్రొఫెసర్ పి శంకరయ్య, ఆచార్య ఈగ జగదీష్, అసిస్టెంట్ రిజిస్టర్ గాదె రాంబాబు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు డాక్టరేట్ బేగం ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# డంపింగ్ యార్డ్ సమస్యపై శాసనసభలో లేవనేత్తిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, మార్చి 27** :మడికొండ డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల సుమారు 10 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శాసనసభలో ప్రస్తావించారు. సాయంత్రం సమయంలో డంపింగ్ యర్డు నుండి విలువడే పొగ వల్ల ప్రజలు ఊపిరి తీసుకోలేని పరిస్థితి నెలకొందని వివరించారు. గతంలో వరంగల్, కరీంనగర్, హుజురాబాద్, పరకాల పట్టణాలకు ఉపయోగపడే విధంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని అధికారులకు సూచించారాని అన్నారు. కానీ ఇప్పటి వరకు డంపింగ్ యార్డ్ తరలింపు విషయంలో ఎలాంటి పురోగతి లేదని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రయత్నించినా ఫలితం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు అందరూ ముఖ్యమంత్రిని కలిసి డంపింగ్ యార్డ్ సమస్యను వివరించినట్లు తెలిపారు. వరంగల్ నగర ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వీలైనంత తొందరలో డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా సంబంధిత శాఖ మంత్రి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు.

# ఢిల్లీలో జరిగిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో పాల్గొన్న నరేందర్ రెడ్డి

- పార్టీని బూతు స్థాయి నుండి పటిష్టం చేయడానికి దిశా నిర్దేశం
- రాహుల్ గాంధీ,మల్లికార్జున్ ఖర్గే,కెసి వేణుగోపాల్ మరియు శిక్షకుల నిర్దేశం
- జిల్లా అధ్యక్షుల సమస్యలు,అభిప్రాయాలు తెలుసుకున్న అగ్రనాయకులు






**ఢిల్లీ,మార్చ్27:** ఢిల్లీలోని ఇందిరా భవన్ లో గురువారం రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గే,కేసి వేణు గోపాల్ సమక్షంలో జరిగిన జిల్లా,నగర కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.దేశంలోని పదహారు రాష్ట్రాలలో గల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను ఆహ్వానించి పార్టీ బూతు స్థాయినుండి బలోపేతం చేయడానికి దిశా నిర్దేశం చేయడంతో పాటు జిల్లా అధ్యక్షుల యొక్క సమస్యలు అభిప్రాయాలు తీసుకున్నారు. భవిష్యత్తులో జిల్లా అధ్యక్షులకు మరిన్ని బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు.అగ్ర నాయకులు మాట్లాడిన అనంతరం శిక్షకులు పలు అంశాలపై జిల్లా అధ్యక్షులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

# రామచంద్రనాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

- డిమాండ్ చేసిన గ్రామ పార్టీ అధ్యక్షులు ఊడుగుల వెంకన్న



**మహబూబాబాద్ , మార్చి 27 :**స్థానిక ఎమ్మెల్యే. ప్రభుత్వ విఫ్ రాంచంద్రనాయకు మంత్రి పదవి ఇవ్వాలని సీరోల్ మండలం చిలుక్కోయిలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊడుగుల వెంకన్న అన్నారు. రాష్ట్రంలో 32 లక్షల లంబాడీ జనాభా ఉన్నప్పటికీ, వారు ఇందిరా గాంధీ హయాం నుండి కాంగ్రెస్ పార్టీని తమకు నమ్మకమైన పార్టీగా భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకంగా, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డోర్నకల్ నియోజకవర్గం, వైఎస్ఆర్ కుటుంబానికి పులివెందుల ఎంతటి కంచుకోటగా ఉంటే, అదే స్థాయిలో కాంగ్రెస్ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందన్నారు. ఇప్పటివరకు, ఈ ప్రాంతానికి చెందిన ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన నేతలు రెడ్యానాయక్, సత్యవతి మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, తక్కువ కాలంలోనే ప్రజల మన్ననలు పొందిన జాటోత్ రాంచంద్రనాయక్, 53 వేల ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించడం ఓ రికార్డు అని ఆయన పేర్కొన్నారు. అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకొని, మంత్రివర్గ విస్తరణలో రాంచంద్రనాయక్కు తప్పకుండా చోటు కల్పించాలని ఊడుగుల వెంకన్న డిమాండ్ చేశారు. విద్యావంతుడు, వినయశీలుడు, ప్రజా సమస్యల పట్ల కట్టుబాటు కలిగిన నాయకుడైన రాంచంద్రనాయక్కు మంత్రి పదవి ఇచ్చి, ఈ ప్రాంత అభివృద్ధికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని, పార్టీ అధిష్టానాన్ని కోరారు.

# రంజాన్ సందర్భంగా.. 63వ డివిజన్ కబరిస్తాన్‌లో గ్యాంగ్ వర్క్

- 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి



**హనుమకొండ, మార్చి 27 :** రంజాన్ మాసం (పర్వదినం) పురస్కరించుకొని, కాజీపేట 63వ డివిజన్ కబరిస్తాన్ లో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ-రజాలి గురువారం మున్సిపల్ సిబ్బంది ద్వారా గ్యాంగ్ వర్క్ నిర్వహించి.. కబరిస్తాన్ లో ఎక్కడ చెత్తాచెదారం లేకుండా, రంజాన్ పండుగకు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయ శ్రీ రజాలి మాట్లాడుతూ.. ఈద్గా వద్ద అన్ని హంగులతో మీదుగా ముస్తాబ్ చేస్తామని, విద్యుత్ దీపాలతో అలంకరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకన్న, జవాన్ సురేందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 63వ డివిజన్‌లో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సామాగ్రి పంపిణీ



**హనుమకొండ, మార్చి 27:**కాజీపేట 63వ డివిజన్ లోని పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సామగ్రి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎండి నేహాల్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి పాల్గొని, పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సామాగ్రి ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా డిపార్ట్మెంట్ సభ్యులు భైరబోయిన రమేష్ యాదవ్, రూమ్మేష్, మహ్మద్ షబ్బీర్, బిలాల్, బబ్లు, పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**రామడుగు, మార్చి 27 :** రామడుగులోని గురువారం మదీన మజీద్ వెదిరలో ఇఫ్తార్ విందు ఏర్పాటు కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకటరాం రెడ్డి పాల్గొన్నారు రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కోల రమేష్ శ్రీనివాస్ ఆంజనేయులు రత్నాకర్, లేక రాజు సంతోష్ రెడ్డి స్వామి రాజి రెడ్డి మారుతి ఎల్లేష్ కుమార్ పురుషోత్తం రెడ్డి శేఖర్ ఎండి నజీర్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్**



**హనుమకొండ, మార్చి 27 :**వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కష్టపడి పని చేస్తున్నారని, అలాంటి మహోన్నత వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ అన్నారు. గురువారం హనుమకొండ ప్రెస్ క్లబ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దురుద్దేశంతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న రాజేందర్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణను ఓర్వలేకనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు.

## బయ్యారంలో సూపర్ లగ్జరీ బస్సులు ఆపండి

**- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జర్నలిస్టుల వినతి**

**- ఆర్.టి.సి ఎం.డి సజ్జనార్‌కు మంత్రి ఆదేశం**



**బయ్యారం,మార్చ్ 27:** గోదావరి ఖని నుండి భద్రాచలం వెళ్లే సూపర్ లగ్జరీ బస్సులను బయ్యారం మండల కేంద్రం లో ఆపాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను బయ్యారం మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టులు చిక్కుల శ్రీనివాస్, గొట్టిముక్కల చంద్ర శేఖర్, భద్రాచలానికి చెందిన జర్నలిస్ట్ సవీన్ లు కలిసి వినతి పత్రం ఇచ్చిన అనంతరం బయ్యారంలో సూపర్ లగ్జరీ బస్ ఆపాలని ఆర్.టి.సి ఎం.డి సజ్జనార్ కు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటంతో ఆయా ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి ప్రభాకర్ కి జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు.

## జీతాలు రాకుండా ఉద్యోగం ఎట్లా చేయాలి

**- ఉపాధి హామీ ఉద్యోగులకు జీతాలు లేవు**




**బయ్యారం,మార్చ్ 27:** మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద, మండలంలో వందల మందికి పని కల్పిస్తున్న సిబ్బందికి గత మూడు నెలల నుండి వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం.నిత్యం పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి 100 రోజుల పనిని కల్పించే ఏపిఓ,ఈసిలు,టిఏలు, సిఓలు, ఎఫ్ఏ లకు తదితర సిబ్బందికి జనవరి మాసం నుండి నేటి వరకు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ వేసవిలో పేద వర్గాలకు పని కల్పించి ఆ పనిని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయవలసిన అధికారుల చేతిలో చిల్లి గవ్వ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సిబ్బంది జీతాలు లేకుండా ఉద్యోగం ఎట్లా చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్ని శాఖల్లో ఉద్యోగులవలే తమకు సకాలంలో జీతాలు చెల్లించాలని వేడుకుంటున్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన మెకానిక్ శ్రీను

**వనపర్తి:మార్చ్ 27:** వనపర్తి పట్టణంలోని మైనార్టీ సోదరులకు 22 వ వార్డు లోని ఈద్గా మస్ జీద్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మెకానిక్ శ్రీను మైనార్టీ సోదరులతో కలసి ప్రత్యేక



ప్రార్థనలు చేసి అందరిని కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి ఈ పవిత్ర రంజాన్ మాసం మీకు ప్రత్యేకమైనదని దైవ ఆశీస్సులు మనందరిపై ఉండాలని ఆశిస్తూ మీరందరూ బాగుండాలని కోరారు.మెకానిక్ శ్రీను మైనారిటీ సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు లో పాల్గొ న్నారుఈద్గామజీద్ ఇమామ్,వనపర్తి మైనార్టీ ప్రజలుపాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ పాదయాత్రను విజయవంతం చేయాలి

**• గంగాధర ప్రజా కార్యాలయంలో**

**కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం**





**గంగాధర, మార్చి 27 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్‌లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనలో ప్రశ్నార్థకంగా మారిన రాజ్యాంగ పరిరక్షణ కోసం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ అన్నారు. గురువారం గంగాధర లోని కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.వారు మాట్లాడుతూ భాగంగా ఏడాది కాలం పాటు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోని ప్రతి గడపను తడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పాదయాత్రను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో ఏప్రిల్ నెల మొదటి వారంలో నిర్వహిస్తున్న పాదయాత్రలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొంటారని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాలు ఎస్సీ, బీసీ, మైనార్టీ మహిళ, ఎస్టి, యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, రామిడి రాజిరెడ్డి,సత్తు కనుకయ్య, కొల్లిపాక స్వామి, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దికొండ మధు, పెంచాల చందు, గరికంటి కరుణాకర్, బొడ్డు మహేష్, ముచ్చ శంకరయ్య, దూలం వీరేశం గౌడ్, నాయకులు తాళ్ళ శ్రీనివాస్, రాచమల్ల భాస్కర్, గుజ్జుల బాపురెడ్డి, రేండ్ల శ్రీనివాస్, చిప్ప చక్రపాణి, గంగాధర సుదర్శన్, పోత్తూరి ప్రభాకర్, అంజయ్య, వేముల అంజి, ముద్దం నగేష్, ఆనంద్, సాయి గౌడ్, రాజేశం, మ్యాక వినోద్,కరిం, మంత్రి మహేందర్ ,కుమార్, తదితరులు పాల్గొన్నారు.ద

## చింతకుంట ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్



**కరీంనగర్, కొత్తపల్లి మార్చ్ 27:** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం చింతకుంట ఈద్గా వద్ద, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎం పార్టీకి చెందిన పలువురు మాజీ కార్పొరేటర్లతో కలిసి పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఈద్ నమాజ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈద్-ఉల్-ఫితర్ రమజాన్ నమాజ్ ఆచరించేందుకు పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు తరలి రానున్న నేపథ్యంలో ప్రభుత్వపరంగా చేస్తున్న ఏర్పాట్లు వసతులు అందరికీ సౌకర్యవంతంగా ఉండాలని గులాం అహ్మద్ హుస్సేన్ మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల అధికారులు నమాజ్ ఆచరించేందుకు వచ్చే వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని, షామియానాలతోపాటు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఖిబ్లా వైపు ముఖద్వారం ఉండేట్లు ఏర్పాట్లు చేయాలని నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, మాజీ కార్పొరేటర్ అఖిల్ ఫెరోజ్, నాయకులు అబ్దుల్లా ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను సొంత పార్టీ వారే అడ్డుకుంటున్నారు

**• టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి**



**బయ్యారం,మార్చ్ 27:** మండల కేంద్రంలోని కాకతీయ నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ నిధుల నుంచి మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు గాను రెండు సిసి రోడ్ల నిర్మాణం కొరకు అవకాశం ఇచ్చి ఆదుకుంటానని మహబూబాబాద్ ఎంపీ మాట ఇచ్చారు.కార్యకర్తలకు సీసి రోడ్లకు సంబంధిత అధికారుల చేత ఎస్టిమేషన్ సిద్దం చేసుకోమని పనులు మొదలు పెట్టె సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు నివేదిక తీసుకొన్నారని,ఎన్నికల కోడ్ నేపథ్యంలో పనులకు ఆటంకం కలిగిందని,కొంత మంది మండలంలోని కాంగ్రెస్ నాయకులమని చెప్పుకుంటూ తిరిగే సొంత పార్టీ నాయకులే కాకతీయ నగర్ కాలనీ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని,బయ్యారం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి గురువారం ఆరోపించారు. సొంత పార్టీ వారే తమపై కక్షగట్టి అధికారులను భయభ్రాంతులకు గురిచేసి అభివృద్ధి పనులు కాకుండా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకొని కాలనీ వాసుల అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా చూడాలని కోరారు.కాకతీయ నగర్ సి సి రోడ్డు పనులు తొందరలోనే పూర్తి చేస్తామని,ఎవరు అధైర్య పడవద్దని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## మొదలైన న్యాయవాదుల నామినేషన్ పర్వం



**కరీంనగర్,మార్చి27:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో అతి పెద్దదైనా కరీంనగర్ బార్ అసోసియేషన్ 2025-2026 సంవత్సరానికి జరగనున్న ఎన్నిక లలో భాగంగా బుధవారం న్యాయవాదుల నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. కరీంనగర్ బార్ అసోసియేషన్ హాల్ లో ఎన్నికల అధికారి కాసుగంటి మాధవ రావు వివిధ పోస్ట్ లకు న్యాయవాదుల నుండి నామినేషన్ లను స్వీకరించారు. అందులో భాగంగా గురువారం వైస్ ప్రెసిడెంటు పదవి కి గాను కొత్త ప్రకాశ్ నామినేషన్ దాఖలు చేశారు. అతని వెంట సీనియర్ న్యాయవాదులు జి విలాస్ రావు, సుధగోని జనార్ధన్ గౌడ్ , తోటపెల్లి హరి ప్రసాద్ రావు, కొత్త నర్సింహా రెడ్డి, సుధీర్ కుమార్, కొత్తకొండ పర్శరామ్, ముని వేణుగోపాల్, శ్రీనివాస్ రావు, బి వేణు, కృష్ణ, పి శ్రీదర్, శ్రీకాంత్, బి రమేశ్ తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం నామినేషన్ స్వీకరణ కు అఖరు రోజు అని ఎన్నికల అధికారి మాధవ రావు తెలిపారు.

## గంగాధర ప్రీమియర్ లీగ్ సిసన్ 5 ఎడ్ల రవి స్మారక క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎడ్ల అనిల్, అనూస్



**గంగాధర, మార్చి 27 :**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని గంగాధర లోఈరోజు మ్యాచ్ లో విక్రమ్ వైల్డ్ వార్స్ మరియు ఏకేమ్ వారియర్స్ మధ్య లో హోరా హోరా జరిగిన మ్యాచ్ లో విక్రమ్ వైల్డ్ వార్స్ గెలుపొందారు.గంగాధర లో పదిరోజుల పాటు జరిగే క్రికెట్ పోటీలు ప్రారంభం అయ్యాయు ఈ టోర్నమెంట్ లో తొమ్మిది టీం లు పాల్గొంటాయి.దింట్లో గెలుపొందిన టీం కు 20000 వేల రూపాయలు రెండోవ బహుమతి 10000 మూడోవ బహుమతి 5000 నల్గొవ బహుమతి 5000 రూపాయలు అందజేస్తారు. ఈకార్యక్రమంలో శ్రీహరి, బాచి, ఠాగూర్, రాజు ,విక్రమ్, హరీష్ ,ప్రవీణ్ ,తిరుపతి, మహేష్, సాయి, బిట్టు,హర్ష రాజు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## జిల్లా అసెంబ్లీ నియోజకవర్గం కార్యాలయంలో "జై బాపు జై భీమ్ జై సంవిధాన్"కార్యక్రమం...




**కరీంనగర్,మార్చి27:** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కార్యలయంలో "జై బాపు, బై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమాన్ని.. పురస్కరించుకొని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండల మరియు టౌన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. "కేంద్రా హోం శాఖా హోదాలో అమిత్ షా అంబేద్కర్ ని అవమానపరిచేలా చేసిన వాఖ్యలకు నిరసనగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఏప్రిల్ 2వ తేదీ నుండి 10 వ తేదీ వరకు "జై బాపు, బై భీమ్, జై సంవిధాన్" ప్రజా చైతన్య యాత్ర చేపట్టాలని, ఆ కార్యక్రమంలో ప్రతీ కార్యకర్త పాల్గొని ప్రతి గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కొత్తపల్లి మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, కొత్తపల్లి టౌన్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాం రెడ్డి రాం రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సిరిపురం నాగ ప్రసాద్, %ూ% సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ నాయక్, కొత్తపల్లి మండల గ్రామాల అధ్యక్షులు, కొత్తపల్లి డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియార్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజాస్వామ్యంలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్ విప్లవాత్మక మార్పుకు నాంది

**• బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు కాపరరబోయిన సత్యనారాయణ**



**మహబూబాబాద్, మార్చి 27,:**సిరోల్ మండల అధ్యక్షులు జోగి దిలీప్ ఆధ్వర్యంలో ఒకే దేశం - ఒకే ఎన్నిక భారతదేశంలో ఏకకాలిక సంస్కరణ ఎన్నికల కార్యశాల కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు కాపర బోయిన సత్యనారాయణ పాల్గొని ప్రజాస్వామ్యంలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్ విప్లవాత్మక మార్పు అని ఎన్నికల సంస్కరణలలో అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలియజేశారు . ఎన్నికల వ్యయాన్ని తగ్గించి అభివృద్ధికి బాటలు వేయొచ్చు అని అన్నారు . అదేవిధంగా బిజెపి నాయకులు ఒకే దేశం ఒకె ఎన్నిక పై బీజేపీ నాయకులు అవగాహన చేసుకుని డివిజన్ల వారీగా పోలింగ్ బూతుల వారీగా ప్రజలకి తెలియచేయాలని కోరారు . అంతేకాక బీజేపీ నాయకులు ప్రతీ ఒక్కరు ఒక సైనికునిలా పని చేయాలని అన్నారు . అధికారపార్టీ చేసిన బూటకపు వాగ్దానలను ఎండగట్టలన్నారు . ప్రతీ ఒక్కరు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ప్రజలు సుబిక్షంగా ఉంటున్నారని రాబోగు రోజుల్లో మహబూబాబాద్ పైన కూడా కాషాయం జెండా ఎగిరే దిశగా ప్రతీ ఎన్నికకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు . ఈ యొక్క కార్యక్రమంలో సీరోల్ మండల ఉపాధ్యక్షులు జోగి ఆంజనేయులు, జనరల్ సెక్రెటరీ వీరన్న ,బీసీ అధ్యక్షులు వర్రె యాకయ్య ,వెంకట నరసమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సిఎం సారు...!

**• తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామిని మరిచారు?**

**• గడ్డం వివేక్‌కు వినతి పత్రం ఇచ్చిన ఉద్యమకారులు**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మార్చి 17,:**అసెంబ్లీ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను గుర్తించి వారికి 250 గజాల ఇంటి స్థలం మరియు ఐ డి కార్డులు, హెల్త్ కార్డులు, కనీస పెన్షన్ గురుంచి ఇచ్చిన హామి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన ఇప్పటికి నెరవేర్చలేదు కాబట్టి మీరు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామిని వివేక్ ఎం ఎల్ ఏ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవాలని వినతి పత్రం తో పాటు తెలంగాణ ఉద్యమ చరిత్రను తెలిపే ఉద్యమ డైరీని బహుకరిం చడం ఇవ్వడం జరిగింది, అందుకు అయన సానుకూలంగా స్పందించి మీ సమస్య సాధ్యమైనంత తొందరగా పరిష్కారం కొరకు కృషి చేస్తా అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ పూర్వపు రాష్ట్ర కన్వినర్ పిట్టల రవీందర్, తెలంగాణ తొలి మలి దశ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ గొల్లపల్లి నాగరాజు ఉన్నారు.



# భావవ్యక్తీకరణలో బాగమే సీనియర్ జర్నలిస్ట్ గంగన్న అరెస్టు

**● పదవ తరగతి గణిత ప్రశ్నపత్రం లీకేజీ పై వార్త ప్రచురించడం నేరంగా భావించడం అప్రజాస్వామికం ● ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి షేక్ షావలి**



**హైదరాబాద్ మార్చి 27 :** గత 40 సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిలో నీతి, నిజాయితీ విలువలకు మరో పేరుగా నిలిచిన కామారెడ్డికి చెందిన ఒక ప్రముఖ జర్నలిస్టు గంగన్న ను గురువారం రోజు జూకల్ పోలీసులు అక్రమ అరెస్టుకు గురిచేయడాన్ని ఐ.ఎఫ్.టి.యు.జాతీయ కార్యదర్శి షేక్ షావలి పంపిన పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. బుదవారం రోజు ఒక పాఠశాలలో పదవ తరగతి గణిత ప్రశ్నపత్రం లీకేజీకి సంబంధించిన వార్తను కుటుంబ యాప్ ద్వారా ప్రచురించినందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నేరంగా పరిగణించి, గంగన్నను ఉదయం తన నివాసం నుండి భయటకు తీసుకెళ్ళారని, ఈక్రమంలో కుటుంబ సభ్యులు అడ్డుతగిలారని అన్నారు. ఒక విషయంపై మాట్లాడడానికి మాత్రమేనని, అలా భయటకు వెళ్ళి టీ త్రాగి పంపిస్తామని జూకల్ పోలీసులు కుటుంబ సభ్యులను నమ్మించేలా చేశారని అన్నారు. ఆతర్వాత బలవంతంగా తమ అదుపులోకి తీసుకొని, అరెస్టుకు గురిచేయడం లాంటి చర్య ప్రతిక స్వేచ్ఛ, స్వతంత్రాలపై, భావవ్యక్తీకరణపై జరిగిన దాడిలో బాగంగా జరిగిన అప్రజాస్వామిక చర్య అని అన్నారు. ఇప్పటికైన పదవ తరగతి గణిత ప్రశ్నపత్రం లీకేజీపై విచారణ జరుపకుండా, వాస్తవాలను సేకరించి, ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చేలా వ్యవహారించిన ఒక జర్నలిస్టును ప్రశంసించాలని కానీ, అందుకు విరుద్ధంగా అవినీతి, అక్రమాలకు పాల్పడే వ్యక్తులకు వత్తాసుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారించడం సిగ్గుచేటయిన విషయం. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్దగా తేడాలేదని ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ కారుల పక్షాన నిలబడి, ఎందరు, ఎన్నిరకాల బెదిరింపులకు పాల్పడిన అదరలేదు, బెదరలేదు అని గుర్తుచేశారు. నేడు పేపర్ లీకేజీ పై ఇలా కక్ష్యాపూరితమైన చర్యలకు ప్రభుత్వం పాల్పడుతున్నదంటే? దీని వెనుక పెద్ద కుట్ర కోణమే దాగుందనే సందేహాన్ని వ్యక్తం చేశారు. ఒక పత్రికకు రాష్ట్ర అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తూ, నిజామాబాద్, జూకల్, కామారెడ్డి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక, మట్టి మాఫియా దందాలపై వార్తలు సేకరించి, ఎప్పటికప్పుడు ప్రభుత్వం, ప్రజల ముందుకు తేవడం గిట్టని కొందరు అవినీతి అధికారులు, మాఫియా దళారుల పన్నాగంలో బాగంగా, పదవ తరగతి లీకేజీని ఒక కారణంగా చూపి, అతని నైతికతను, విలువలను దెబ్బతీసే కుట్రలో బాగమే పోలీసులను ఉసిగొల్పారని ఆరోపించారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, గంగన్నను విడుదల చేయాలని షేక్ షావలి డిమాండ్ చేశారు.

# విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయండి

**● రామగుండంలోని పలు సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**గోదావరిఖని: మార్చి 27 :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ చివరి రోజు గురువారం జరిగిన సమావేశంలో రామగుండం నియోజకవర్గంలోని సమస్యలపై రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ పరిశ్రమ ఏర్పాటు గురించి ప్రస్తావించారు. ఎప్పుడో నిజాం కాలంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సారథ్యంలో 62 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ను రామగుండంలో నిర్మించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 1ఐ800 విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం అది కాకుండా యాదాద్రి కి తరలించడం విడ్డూరంగా ఉందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభం నుంచే రామగుండంలో 1ఐ800 విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సూచనలతో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్మిస్తామని సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. అయితే నేరుగా రామగుండంకు వచ్చినప్పుడు కూడా 8ఐ100 త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారని అన్నారు. వెంటనే ప్లాంట్ ఏర్పాటుకు తగిన సన్నాహాలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ శాఖ లో పనిచేస్తున్న ఆర్టిజన్స్ ను రెగ్యులర్ చేయాలని కోరారు.

# అంతర్గాంలో నూకాంబిక అమ్మవారి జాతర వేడుకలు ప్రారంభం..

**అంతర్గాం మార్చి 27:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టిటిఎస్ అంతర్గం గ్రామంలో నూకాంబిక అమ్మవారి మండపం వద్ద వేద బ్రాహ్మణులు కమ్మల పనిధర్ శర్మ చేతుల మీదుగా కుంకుమ పూజ ,హెూమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నూకాంబిక అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న అంతర్గాం తూమ్ రవీందర్ పటేల్ పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు మాట్లాడుతూ ప్రతి ఏటా ఉగాది అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ ఆరాధ్య దైవం అయినటువంటి నూకాంబిక అమ్మవారిని ప్రతిష్టాపించుకొని నిత్య పూజలు కొనసాగించడం జరుగుతుందని దీనిలో భాగంగానే గణపతి గౌరీ పూజ ,కుంకుమ పూజ, హెూమం కార్యక్రమం భక్తుల మధ్య ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. అనంతరం అన్నదాన విస్తరణ కార్యక్రమం నిర్వహించడం తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు కమ్మల పనిదర్ శర్మ, నటరాజ్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు, కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.





# అయోమయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులు

**● కుల, ఆదాయ ధ్రువీకరణలకు పాట్లు**

**● ప్రభుత్వ సర్వర్‌లో సాంకేతిక లోపం..**

**● ఆదాయ ధ్రువీకరణ ఉంటేనే ఈడబ్ల్యూఎస్ సాధ్యం**

**● ఆందోళనలో దరఖాస్తుదారులు**






**బయ్యారం,మార్చ్ 27:** బయ్యారం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో తెలంగాణ ప్రభుత్వం ఈ మధ్యకాలంలో చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఆసరా కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకమును ప్రవేశపెట్టింది. ఈ పథకంలో లబ్ధి పొందేందుకు పలువురు బిసి,ఓసి,ఎస్టి,ఎస్సి సామాజిక వర్గాలకు కుల,ఆదాయ సర్టిఫికెట్ మంజూరి కోసం తాహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ తమ సర్టిఫికెట్ల మంజూరి కోసం ఎదురుచూస్తున్నట్లు సమాచారం. రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఆఖరి తేదీ ఏప్రిల్ 5వ తారీఖున కావడంతో కుల,ఆదాయ సర్టిఫికెట్,ఓసిలో ఆర్థికంగా వెనుక బడిన వారికి ఈడబ్ల్యుఎస్ మంజూరు కోసం తాహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వ సైట్ సాంకేతిక లోపంతో సరిగ్గా పనిచేయక పోవడంతో బాదితులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. ఓసి కులాల వారికి ఆదాయం దృవీకరణ మంజూరి అయితేనే ఈడబ్ల్యుఎస్ మంజూరి అవుతుంది. గడువు ముంచుకొస్తున్న తరుణంలో గడువు పెంచాలని పలువురు నిరుద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై తాసిల్దార్ బి .విజయను వివరణ కోరగా రాజీవ్ యువ వికాసం దరఖాస్తు కోసం మండలం నుండి యువత నుండి వందల సంఖ్యలో కుల,ఆదాయ ధ్రువీకరణ దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వాటిని మా సిబ్బంది ఎంక్వయిరీ చేసి సర్టిఫికెట్ మంజూరి పనిలో ఉన్నారు. ప్రభుత్వ సైట్లో సాంకేతిక లోపంతో కొంత ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. దీనితో సర్టిఫికెట్ల మంజూరి కొంత ఆలస్యం జరుగుతున్నట్లు పేర్కొన్నారు.

# వడగండ్ల వర్షాలతో పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

**● రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ**

**జగిత్యాల మార్చి 27 :**తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురి సిన అకాల వరగండ్ల వర్షాలతో 16 జిల్లాల్లోని 78 మండలాలలో 162 50 ఎకరాలలో జరిగింది. ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున రైత న్నలకు నష్టపరిహారం చె ల్లించాలని జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. జగిత్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్ర కార్యదర్శి ముసి పట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ తె లంగాణ రాష్ట్రం లో ఇటీవల కురిసిన అ కాల వడ గండ్ల వర్షాలతో 16 జిల్లాల్లోని 78 మండలాల్లో 16250 ఎకరాలలో పం ట నష్టం జరిగింది. ఈ వర్షాలతో వరి, మొక్కజొన్న, మామిడి,నువ్వు,దోస ల తో పాటు ఇతర పం టలకు భారీగా న ష్టం వాటిల్లింది. ఉమ్మడి ఆదిలాబాద్, క రీంనగర్, నిజామాబాద్, వరంగల్, మెద క్, సిద్దిపేట, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ఖమ్మం, నల్గొండ, మహ బూబ్?నగర్, జగిత్యాల జిల్లాల్లో భారీగా పంట నష్టం ఏర్పడింది. 15 రోజులలో కోతకు వచ్చే సమయం లో అకాల వడ గండ్ల వర్షానికి ని మిషాల్లో పంటలు నేల మట్టమైనవి. 16 జిల్లాల్లోని రైతన్నలు రా త్రనకా, పగలనకా కష్టపడి పండించిన పంటలు చేతికి అందే సమయంలో వడ గండ్ల వాన వారి జీవితాలలో వి షాదాన్ని నింపింది. రైతన్నలు గుం డెలు పగిలేలా ఏడుస్తున్నారు కా వున రైతన్నల కుటుం బాలకు ఎక రానికి 25 వేల చొప్పున న ష్టపరి హారం వెంటనే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. క్షేత్రస్థాయిలో అధికారులతో సర్వేలు చేయించి నష్టపోయిన రై తన్నలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తుంది. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా రైతన్నలతో పాటు కలిసి రాస్తా రోకోలు ధర్నాలు చేపడతామని హె చ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ము సిపట్ల లక్ష్మీ నారాయణ, బి.సి యువ జన సం ఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగా ధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాం చందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొం డ రోజా (న్యాయవాది),బిసి సంక్షే మ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి గంగారాం, బిసి విద్యార్థి సం ఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియో జకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మ ల్లీశ్వరి,బిసి సంక్షేమ సంఘం పట్ట ణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆ ర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొ న్నారు.



# సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న శీను బాబు



**రామగిరి:మార్చి 27 :** కమాన్ పూర్,రామగిరి ముత్తారం మండల కేంద్రాల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్,జై సంవిధన్ అభియాన్ సన్నాహక సమావేశం లో చైర్మెన్ జంగా రాఘవ రెడ్డి,మంత్రి సోదరుడు దుద్దిళ్ల శ్రీను బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జై బాపు,జై భీమ్, జై సంవిధాన్"అభియాన్ పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు క్షమించరానివని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ ఎస్ రాజ్యాంగాన్ని రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోందని ఆరోపించారు. బీజేపీ రాజ్యాంగ మార్పు కుట్ర ప్రజలకు తెలియజేయాలనిజై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని గ్రామాలలో బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతిరోజు రెండు గ్రామాలను సందర్శించి కాంగ్రెస్ పార్టీ జెండాలతో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను వివరించాలన్నారు. రాజ్యాంగ రక్షణే మా ప్రధాన లక్ష్యమని రాజ్యాంగం అంబేద్కర్ పై జరుగుతున్న కుట్రలను గ్రామ ప్రజలకు తెలుపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఫైనల రాజు, రోడ్డ బాబు, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు,పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య,మండల యూత్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ యాదవ్,రెబల్ సంపత్, సర్పంచ్ తూటి రజిత రఫీ, మైనారిటీ సెల్,బీసీ సెల్ మండల అధ్యక్షులు వాజీ, చొప్పరి సంపత్, సంపత్, జితేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# ఫ్లిప్‌కార్ట్ 'ఏసి డీల్స్ సో గుడ్-ఇండియా రహేగా కూల్' ప్రచారం

**వరంగల్, మార్చ్ 27:** భారత దేశ స్వదేశీ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన ఫ్లిప్‌కార్ట్ తీవ్రమైన వేసవి వేడిని ఎదుర్కోవడానికి చమత్కారం, సాటిలేని ఆఫర్‌లను మిళితం చేసి 'ఏసి డీల్స్ సో గుడ్-ఇండియా రహేగా కూల్' అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించినట్లు ఫ్లిప్‌కార్ట్ హెడ్ మార్కెటింగ్, మీడియా ప్రతీక్ శెట్టి గురువారం నగరలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతీయ గృహాలు ఎదుర్కొంటున్న వేసవి సవాళ్లను వెల్లడిస్తూ ఫ్లిప్‌కార్ట్ ఈ కొత్త ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు. ప్రచార రూపకర్త, 22 ఫీట్ ట్రైబల్ వరల్డ్‌వైడ్‌కు చెందిన ఎన్‌సిడి విష్ణు శ్రీవాత్సవ్ మాట్లాడుతూ మండుటెండలు కలిగించే చికాకును సున్నితమైన హాస్యంతో ఆకట్టుకునే రీతిలో వెల్లడిస్తుందన్నారు. ఈ ప్రచారం మార్చి 26 నుంచి 31 వరకు జరిగే ఫ్లిప్‌కార్ట్ కూలింగ్ డేస్‌తో పాటుగా జరుగుతుందన్నారు.

# గోరు బోలి (లంబాడా) భాషకు గౌరవం

**- తెలంగాణ అసెంబ్లీ చరిత్రాత్మక నిర్ణయం!**



**మరిపెడ:మార్చ్ 27:** తెలంగాణ ప్రభుత్వం గోరు బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ గారి నేతృత్వంలో గిరిజన ఎమ్మెల్యేలు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని కలసి కృతజ్ఞతలు తెలిపారు. భాషా పరిరక్షణలో మరో కీలక ముందడుగు. ఇది లంబాడా భాషాభిమానులకు గొప్ప గర్వకారణం. ఈ చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ,భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయం!ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్,నాయిని రాజేందర్ రెడ్డి,బత్తుల లక్ష్మ రెడ్డి, జైవీర్ రెడ్డి,మందుల సామెల్ పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

**మంథని:మార్చ్ 27:** శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం తేది 29-3-2025 శనివారం రోజున ఉదయం 9:00 నుండి మధ్యహ్నం 1.30గంటలకు వరకు పటేల్ ఐ కేర్ మంథని మరియూ మెడికవర్ హాస్పిటల్ సహకారంతో పెద్దపెల్లి జిల్లా మంథని మండలంలోని ఉప్పట్ల గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం,ఉచిత గుండె, మధుమేహం, కంటి పరీక్షలు నిర్వ హించాబడును. స్థలం , ఊపట్ల గ్రామపంచాయతీ వివరాల కోసం.. శ్రీ వైద్య ఫౌండేషన్ రంజిత్ కుమార్ 9515427257

# వాటర్ సప్లై లికేజ్ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**కోరుట్ల మార్చ్ 27:** మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ పాత మున్సిపల్ ముందర వాటర్ సప్లై లీకేజ్ పనుల ను పరిశీలించారు కమిషనర్ మాట్లాడుతూ పట్ట ణంలో వాటర్ లీకేజ్ లేకుండా మరి యు మంచినీరు కలుషితం కాకుం డా చూడాలని ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులు కడగా లని ట్యాంకులలో బ్లీచింగ్ పౌడర్ క లపాలని సిబ్బందికి ఆదేశించినారు మిషన్ భగీరథ నల్లనీరు పట్టుకో కుండా రోడ్లపై వదిలేసినచో ఆ నల్లా లను డిష్ కనెక్షన్ చేయాలని ఆదే శించి నారు నల్ల బిల్లులు కట్టని వా రు వెంటనే కట్టాలని తెలియజేసి నారు.సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించినచో కఠిన చర్యలుత ప్పవని హెచ్చరించారు ఇన్చార్జి సా నిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్వి రాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ పాల్గొన్నారు



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

శుక్రవారం,
28 మార్చి 2025



# ప్రకటించనీ ధర్నాల కూడా అరెస్ట్‌లా...?




**గంగాధర మార్చి 27 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో బిఆర్ఎస్ తాజా మాజీ సర్పంచ్ లను ముందస్తు అక్రమ అరెస్టులను కండించిన రాష్ట్ర తాజా మాజీ సర్పంచ్ జేఏసీ కార్యవర్గ సభ్యుడు శ్రీమల్ల మేఘరాజు మాట్లాడుతూబిఆర్ఎస్ మాజీ సర్పంచ్లకు భయపడుతున్న సిఎం రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు, పోన్నం ప్రభాకర్, మేడిపల్లి సత్యంఈరోజు మాజీ సర్పంచ్ లను ముందస్తు అరెస్టు చేసి గంగాధర పోలీసు స్టేషన్లో నిర్బందించడం జరిగింది, అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు నాలుగైదు సార్లు తాజా మాజీ సర్పంచులను, నాయకులను అరెస్టు చేయడం జరిగింది BRS తాజా మాజీ సర్పంచ్ లకు, BRSV నాయకులకు భయపడుతున్న రేవంతరెడ్డి ప్రభుత్వం, పరిపాలన వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ అసెంబ్లీ సమావేశాలలో ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఈ దుర్మార్గపు కాంగ్రెస్ పాలనలో మాజీ సర్పంచ్ లకి పెండింగ్ బిల్లులు ఇప్పించకుండా మాజీ సర్పంచ్ లకు అన్యాయం చేస్తున్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేస్తాము అని గొప్పలు చెప్పుకుంటున్న అబద్దాల కాంగ్రెస్ పార్టీ మంత్రులు మాటలతో పబ్బం గడుపుతున్నరు అని ఏద్దేవ చేశారు. పేరుకేమో ప్రజాపాలన గొప్పలు చెప్పుకుంటూ పాటిస్తున్నది మాత్రం రాక్షస పాలనల పరిపాలిస్తున్నారు. ఇప్పటికైన ప్రజా ప్రభుత్వం కళ్ళు తెరిచి మాజీ సర్పంచుల ధర్నాలు రాస్తారోకోలు చేయకుండా తక్షణమే పెండింగ్ బిల్లులు మంజూరు చేసి గ్రామాలలోని ప్రజలు ఏదుర్కొంటున్న సమస్యలని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, చేయలేని పక్షంలో అన్ని గ్రామాల మాజీ సర్పంచులందరం ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వం పై మరోభారీ ఎత్తున్న ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని, స్థానిక సంస్థ ఎన్నికలలో పాతర పెడతామని హెచ్చరిస్తున్నాను, రేవంత్ ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాను మా సర్పంచులు గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన బిల్లులు అడుగుతే నేరమా? అక్రమ అరెస్టు చేస్తారా ఇదేనా ప్రజా పాలన ఒక దిక్కు సర్పంచులు బిల్లులు రాక గోసా ఉసురు తగిలి మీ ప్రభుత్వం దిగి పోతుందని, మరో పక్క ప్రభుత్వం అరెస్టులతో మానసికంగా ప్రభుత్వం దెబ్బతీయడం అన్యాయం అని రాష్ట్ర తాజా మాజీ సర్పంచ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీమల్ల మేఘరాజు హెచ్చరించారు. గంగాధర తాజా మాజీ సర్పంచి మడ్లపల్లి గంగాధర్ మాట్లాడుతూఅసెంబ్లీ ముట్టడికి మేము ఎలాంటి పిలుపు ఇవ్వకుండా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అరెస్టులు దారుణం కరోనా కష్టకాలంలో కూడా మేము ముందుండి గ్రామంలో ఎక్కడికక్కడ ఏ గ్రామ సర్పంచ్ ఆ గ్రామంలో అభివృద్ధి పనులు చేసినాము మా గంగాధర మండలంలోని సర్పంచులు అందరినీ ఉదయం ఐదు గంటలకు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసులెల్లడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వమా మేము గ్రామంలో పనిచేసిన బిల్లులు ఇవ్వాలని కొట్లాడుతున్నాము, అడుగుతున్నాము అయినా ఈరోజు ఎలాంటి పిలుపు ఇవ్వలేదు ఎందుకు అక్రమంగా అరెస్టులు చెస్తున్నారని మాజీ సర్పంచ్ మడ్లపల్లి గంగాదర్ తెలిపారు. నారాయణపూర్ తాజా మాజీ సర్పంచ్ నజీర్ మాట్లాడుతూఅప్పు సొప్పు చేసి ఊరిని బాగు చేసిన సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండా అడుగడునా ప్రతి రోజు అరెస్టులు చేసి అవమానించడం ఇదెక్కడి .... దరిద్రపు గొట్టు పాలన?ఇదేనా మీరు జబ్బలు చరచుకుంటూ చెప్పుకొనే ప్రజాపాలన? అడ్డమైన పథకాలు పెట్టి ప్రజల శ్రమ రక్తం పన్నుల రూపంలో కట్టించుకొని వాటిని అధికారికంగా ఓట్లు కొనుటకు మీ ఇష్టం వచ్చిన దగ్గర పథకాలు అమలు చేసి మిగతావారికి మొండి చేయి చూపడం ముమ్మాటికీ రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలని తుంగలో తొక్కడమే. సర్పంచుల పెండింగ్ బిల్లుల గురించి గత పదహారు నెలలుగా చెప్పులరిగేలా తిరుగుతున్న తెలంగాణ మొత్తం 12769 సర్పంచుల బిల్లుల్ని ఎందుకు ఇవ్వలేకపోతున్నారు.?మీకొక నీతి సర్పంచులకో నీతియా?మీ కొడంగల్ కి వేల కోట్లు కేటాయించుకున్నారు కానీ రాష్ట్ర వ్యాప్తముగా ఉన్న 12769 సర్పంచులకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు?గత పదహారు నెలలుగా లక్షన్నర కోట్ల అప్పుచేసినారు కానీ రాష్ట్ర సర్పంచుల బిల్లులు ఆపేయడం మాత్రం.. ప్రైవేట్ కాంట్రాక్టర్ బిల్లులు నలబై వేల కోట్లు చెల్లించిన మీరు, సర్పంచుల బిల్లులు ఆపడం మాత్రం సిగ్గుచేటు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెచ్చిన అప్పులకు 6000 కోట్ల మిత్తి కడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులు 650 కోట్లు ఇవ్వాలని లేదా.?అభివృద్ధి పనులు చేసిన సర్పంచులని అరెస్టు చేసుడు.. సిగ్గుచేటు అని తాజా మాజీ సర్పంచ్ ఎండీ నజీర్ అన్నారు,అరెస్టు చేసిన వారిలో బి ఆర్ ఎస్ సర్పంచులు పోట్లాల కనుకయ్య, కోంకటి శంకర్ ఉన్నారు.



## ‘ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండలి’ ఏర్పాటు చేయాలి..

### - చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కోరిన పిట్టల రవీందర్

**గోదావరిఖని: మార్చి 27:** కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నుండి శ్రీరామ్ సాగర్ వరకు సుమారు 175 కిలోమీటర్ల పొడవునా విస్తరించుకున్న గోదావరి నదిపై నిర్మితమైన ప్రాజెక్టులు పరివాహక ప్రాంతాన్ని అనుసంధానం చేస్తూ, నది గర్భంలో నిల్వ ఉన్న నీటి వనరులను (బ్యాక్ వాటర్స్) ఉపయోగించుకుని ఒక ప్రత్యేక “మత్స్య అభివృద్ధి మండలి”గా ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని గురువారం హైదరాబాద్ సోమాజీగూడాలోని ఆయన నివాసం లో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. “మత్స్య అభివృద్ధి మండలి” ఏర్పాటు ఫలితంగా గోదావరినదికి ఇరువైపుల విస్తరించుకున్న చెన్నూరు, మంచిర్యాల, రామగుండం, పెద్దపెల్లి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇప్పుడున్న వేలాదిమంది మత్స్యకారులతోపాటుగా అదనంగా సమారు మరో 35 వేలమందికి కొత్తగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఈ సందర్భంగా చెన్నూర్ ఎమ్మెల్యే ను పిట్టల రవీందర్ కోరారు.

# దేవాదుల మోటార్లను ప్రారంభించిన మంత్రులు

- రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం
- రైతుల పంటలకు సాగు నీరు అందించడానికి కృషి చేస్తున్నాం
- దేవాదుల ఫేజ్ 3 పనులను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది









**హనుమకొండ, మార్చి 27:** దేవన్నపేట శివారులోని జె. చొక్కా రావు దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-3, ప్యాకేజ్ -3 భాగంగా నూతనంగా నిర్మించిన దేవన్నపేట పంప్ హౌస్ మోటార్లను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పంప్ హౌస్ లోని మోటార్లను రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధి కారులు పరిశీలించారు. దేవాదుల పంప్ హౌస్ కు సంబంధించిన ఫేజ్ 1, 2, 3లకు సంబంధించిన వివిధ అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధి కారులు, అధికారులతో సమీక్షించారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ ను సందర్శించి నీటి విడుదలను పరిశీలించి గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో ఫేజ్ 1,2,3లను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పంపు హౌస్ లోని ఒక్క పంపును ఆన్ చేయడం ద్వారా సుమారు 600 నుండి 650 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుందని తెలిపారు. దింతో స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, జనగామ, కొంత భాగం వర్ధన్నపేట నియోజకవర్గాలలోని పంటలకు సాగునీరు అందించవచ్చన్నారు. దేవాదుల ప్రాజెక్టు గత పదేళ్లుగా ఎందుకు పూర్తి కాలేదనే విషయం మనఅందరికీ తెలుసునని అన్నారు. రానున్న రోజులలో రాష్ట్రాన్ని సమస్యశ్యామలం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుందని పేర్కొన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి, కార్యదీక్ష ఎలా ఉంటుందో స్పష్టంగా చూస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వ హయంలోనే ఫేస్ త్రీ ని ప్రారంభించుకున్నామని మళ్లీ ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలోనే పేజ్ 3 పూర్తి చేయబోతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులపైనే మొత్తం నిధులు పెట్టారని, కొద్దిపాటి నిధులతో పూర్తి చేయవచ్చన్న ఆలోచన లేని కారణంగా దేవాదుల ప్రాజెక్ట్ ఆలస్యమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాదుల ప్రాజెక్ట్ నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఎట్టి పరిస్థితులోనూ దేవాదుల ఫేజ్ 3 పంప్ హౌస్ ద్వారా నీరును అందించినట్లయితే 70వేల ఆయకట్టు పంటలను సురక్షితం చేయవచ్చని యుద్ధ ప్రాతిపదికన పంప్ హౌస్ మోటార్లను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు, రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చివరి ఆయకట్టు వరకు పంటలను కాపాడాలని ఆలోచనతో దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవం చేశారని, ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జి డబుల్ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, దేవాదుల, నీటి పారుదల శాఖ ఉన్నంతాధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మీసేవా కేంద్రాలపైన చర్యలు తీసుకోవాలి: వంశీకృష్ణ



**గోదావరిఖని:మార్చి 27:** రామగుండంలోని మీసేవా కేంద్రాలలో నిరుద్యోగ యువత నుండి అధిక మొత్తంలో అప్లికేషన్ పేరు మీద దోచుకుంటున్నారని మీ సేవా కేంద్రాలపైన కఠిన చర్యలు తీసుకోవాలని గురువారం బిఆర్ఎస్ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ ఎమ్మార్వో ని కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే మీసేవ కేంద్రాలకు పర్మిషన్ ఒకచోట నిర్వహణ మరోకచోట నిర్వహిస్తున్నారని వారి పైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లారు. బాధితులు ఎవరైనా మీ సేవ కేంద్రాలలో అధిక మొత్తంలో డబ్బులు తీసుకున్నట్టు తన దృష్టికీ తీసుకువస్తె చర్యలు తీసుకుంటాన్నానీ అదే విధంగా షిఫ్టింగ్ పర్మిషన్ లేని మీసేవ కేంద్రాల పైన చర్యలు తీసుకొని మీ సేవ కేంద్రాలను మూసివేస్తామని తెలిపారు.

## న్యాయవాదులకు రక్షణ లేదా..?

### - ఖనిలో రెండవ రోజు నిరసన దీక్ష చేపట్టిన బార్ అసోసియేషన్




**గోదావరిఖని:మార్చి 27:** రంగారెడ్డి బార్ అసోసియే షన్ సభ్యుడు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఇజ్రాయిల్ ను చంపాపేట్ వద్ద దుండగులు దాడి చేసి కత్తితో పొడిచి కిరాతకంగా హత్య చేయడాన్ని రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు నిరసన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటుచేసి, అమలు చేయాలని సీనియర్ న్యాయవాది వేల్పుల మురళీధర్ యాదవ్ డిమాండ్ చేశారు. అందులో బాగాంగ 27నుండి 29వరకు మూడు రోజులు కోర్టు విధులను బహిష్కరించి, కోర్టు ముందర న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు చేయాలని, ఏకగ్రీవంగా తీర్మానించారు. గురువారం దీక్షలో సీనియర్ న్యాయవాది వేల్పుల మురళీధర్ యాదవ్, సంజయ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, శ్రీనివాస్, మనోహర్, జూపాక వెంకటేశ్వర్లు, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి



### - కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట

**హనుమకొండ, మార్చి 27:** మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ దావత్ - ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం రోజున బట్టుపల్లి లోని AGR గార్డెన్స్ నందు 3,14, 43,44, 45, 46, 64, డివిజన్ల లోని మైనారిటీ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ - ఏ - ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ పాల్గొన్నారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. రంజాన్ మాసం పవిత్రమైన మాసం అన్నారు. రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతుందంటారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే నాగరాజు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీవో వాసుచంద్ర, ఎమ్మార్వో బావుసింగ్, అధికారులు, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, మైనార్టీ సోదరులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# వ్యవసాయ సంక్షోభ సవాళ్లు !



వ్యవసాయాభివృద్ధికి ఎంతచేసినా తక్కువే. ధాన్యం పండిస్తున్న రైతన్నలను కాపాడుకుంటేనే మనకు నోట్లోకి ముద్దపోతుంది. కార్పోరేట్ కంపెనీలను మించి వారికి రాయితీలు ఇవ్వడం కూడా మంచిదే. వ్యవసాయికంగా దేశాన్ని బలోపేతం చేస్తే..అనుబంధరంగాలను ప్రోత్సహిస్తే దేశంలో ఆకలిచావులు ఉండవు. ధాన్యానికి కొదవ ఉండదు. పండిన పంటలను తక్కువ ధరలకు ప్రజలకు అందించేలా కూడా కార్యాచరణ ఉండాలి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్రాలు కలిసి వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి బృహత్ ప్రణాళిక రచించాలి. వ్యవసాయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. సబ్సిడీలు అందిస్తున్నారు. ధాన్యం సజావుగానే కొంటున్నామని అంటున్నారు. పాలకులు, ప్రతిపక్ష నేతలు రైతుజపం చేస్తున్నా వారి జీవితాలు మాత్రం బాగుపడడం లేదు. నిరతంర ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా ఇస్తామని అప్పట్లో కెసిఆర్ ప్రకటించారు. అయితే ఇదొక్కటే సరిపోదు. నదుల అనుసంధానం ద్వారా ముందుగా నిరంతరంగా నీటి సరఫరా జరగాలి. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. పండించిన పంటలను సక్రమంగా కొనుగోలు చేయాలి. పంటలు కొనుగోల చేయకుండా ఉచిత విద్యుత్,నీటితీరువా రద్దు, రైతుభరోసా వంటి కార్యక్రమాలు అమలు చేసినా లాభం లేదు. ఇకపోతే ఉచిత విద్యుత్ ఇస్తున్న కారణంగా...సరఫరాకు తగ్గట్లుగా ఉత్పత్తి కూడా ముఖ్యమే. దేశంలో సరిపడా విద్యుత్ ఉందా లేదా అన్న ఆలోచన చేయాలి. ఉత్పత్తి అవకాశాలు పెంచుకోవాలి. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే విద్యుత్ సమృద్ధిగా లభ్యత కాగలదు. అనేక గ్రామాలకు, ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. అలాంటప్పుడు పంపిణీతో పాటు, లభ్యత కూడా సవాల్ కానుంది. ముందుగా దేశంలో నిరంతర విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి జరగాలి. ఉన్న విద్యుత్‌ను ఇప్పుడు సరఫరా చేయడానికే సరిపోదు. విద్యతు ఉత్పాదకత పెంచకుండా ఉచిత విద్యుత్ సాధ్యం కాదని కూడా పాలకులు తెలుసుకోవాలి. అయితే రైతుల ఆత్మహత్యలపై నివేదికలను పట్టించుకోవడం లేదు. అధికశాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయరంగం పట్ల, రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ బిల్లుకు నడుం బిగించిన కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోందన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ అంతా ఇక కేంద్రం చేతిలోకి వెళితే రాష్ట్రాలపై విద్యుత్ భారం తడిసి మోపెడు కానుంది. వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అగ్రి బేస్‌డ్, ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టామని, వంటనూనె గింజల ఉత్పత్తిపైనా ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన ఎలాంటి పురోగతి సాధించలేదు. ఎందుకంటే ఏడున్నరేళ్లుగా ఈ రంగంలో మార్పులు ఉంటే అన్నధాన్యాల ధరలు దిగి రావాలి. కానీ అలాంటి దేమీ లేదు. నిజానికి రైతులు



ఉద్యమించడం వల్ల..మోడీ సాగుచట్టాలను ఉపసంహరించు కున్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సాగక రైతులు ఆందోళనకు గురవుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదు. ఇంతకన్నా నిర్లక్ష్యం మరోటి ఉండదు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులు కాడి దించితే మనకు కడుపులో ముద్దకూడా దిగదని గుర్తించాలి. ఈ కార్పోరేట్ల ఉత్పత్తులు మన ఆకలి తీర్చవని తెలుసుకోవాలి. రైతులకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఫలితం ఇవ్వడం లేదు. ఇలాంటి సందర్భంలో రైతులకు మేలు చేయాలనుకుంటే సాగుచట్టాలపై విస్తృతంగా దేశవ్యాప్తంగా కాకున్నా కనీసం పార్లమెంటులో చర్చ సాగేది. నిజానికి దేశంలో నూనెగింజల ఉత్పత్తి పెరిగితే నూనెధరల పెరుగుదల జరిగేది కాదు. అందుకే వ్యవసాయ రంగం పురోగమించ డానికి తీసుకుంటున్న చర్యలు మాత్రం గొప్పగా లేవనే చెప్పాలి. ప్రధానంగా దిగుబడులు తీవ్రంగా దెబ్బతీస్తున్నా వాటిని నిరోధించి, దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో కేంద్రం విఫలం అవుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గిట్టుబాటు ధరలు కల్పించడం వంటివన్నీ మాటలకే పరిమితం అయ్యాయి. దేశంలో వ్యవసాయరంగం అత్యంత సంక్షోభంలో కూరుకుని పోయి ఉన్న సమయంలో ఈ భారీ దిగుమతులు జరగడం గమనార్హం. చెప్పాలంటే, ఇంత భారీ మొత్తం దిగుమతుల కోసం ఖర్చు చేయకుండా, భారతీయ రైతారగంపై ఖర్చు చేసి ఉంటే పరిస్థితి ఎంతోకొంత మెరుగుపడి ఉండేది. అన్ని ప్రభుత్వాలూ రైతన్నను ఆదుకోవడం గురించీ, వ్యవసాయాభివృద్ధి గురించీ గొప్ప ఉపన్యాసాలు, హామీలు ఇవ్వడంతోనే సరిపెడు తున్నాయనే విషయం వాస్తవ పరిస్థితులను గమనించినప్పుడు అర్థం అవుతుంది. కేవలం ఒక్క సంవత్స రంలోనే దేశీయ వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకున్నామంటే, మన నేతలు ఆ రంగం పట్ల ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతుంది. హరిత విప్లవం నుంచి లబ్ధిపొంది, ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించిన దేశం ఇప్పుడు ఆ ఫలాలను నిర్లక్ష్యంగా జారవిడుచుకుంటూ, ఆహార ధాన్యాల దిగుమతిదారు అవుతోంది. పసుపు విప్లవాన్ని అది కావాలని ధ్వంసం చేసిన కారణంగా ఏర్పడిన ఫలితాల నుంచి మనం ఎలాంటి పాఠాలనూ నేర్చుకోలేదు. వంట నూనెల విషయంలో ఈ విప్లవం కారణంగా స్వయం సమృద్ధి సాధించిన మనం దశలవారీగా దిగుమతి సుంకాన్ని దాదాపుగా సున్నాకు దించిన నేపథ్యంలో మార్కెట్లోకి దిగుమతి ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. వంట నూనెలు 60 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పెరుగుతున్న ఆహార ధరలను నియంత్రించేందుకు దిగుమతులు అవసరమన్న వాదనను అడ్డం పెట్టుకొని, విధానకర్తలు చౌకైన, సబ్సిడీ ఇచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను అనుమతిస్తున్నారు. దేశంలో మంచి పంటలు పండి నప్పటికీ, దిగుమతులు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. దిగుమతులు ఎంత ఎక్కువగా వచ్చి పడితే, అది అంతగా సన్నకారు రైతుల జీవనోపాధిపై వేటు పడుతుంది. తమ ఉత్పత్తిని అమ్ముకోలేక, సన్నకారు రైతులు వ్యవసాయాన్ని వదిలి, చిన్నచిన్న ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వలుసపెడుతున్నారు. దేశంలో ఉపాధి సృష్టి జరుగని పరిస్థితిలో, సన్నకారు రైతులను పట్టణాలకు వెళ్ళే పరిస్థితులు సృష్టించడమన్నది ఆర్థికంగా అర్థరహితమైన విషయం.

# నాలుగు చక్రాల బుల్డోజర్ న్యాయం

దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇప్పుడు బుల్డోజర్ న్యాయం నాలుగు చక్రాలపై విచ్చలవిడిగా నడుస్తోంది. దీనికి బ్రేకులు లేవు. న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాలు అందేలోగా ఈ బుల్డోజర్ అంతా నేలమట్టం చేసి ఎంచక్కా వెళ్లిపోతుంది. దీని చక్రాల కింద శిథిలమైన నివాసాల పునాదులు ఎందరినో నిరాశ్రయులను చేస్తున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే ఇలాంటి దారుణ సంఘటనలు జరగడం విశేషం. మహారాష్ట్రలో గత వారం రోజుల్లో కొన్ని వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణలు నిందితుల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేయడానికి దారితీశాయి. కోర్టునుంచి స్టే వచ్చేలోగా కొన్ని గంటల్లోనే ఇళ్లు నేలమట్టం కావడం చర్చనీయాంశం అవుతోంది. కమలనాథుల ఏలుబడిలో కోర్టు ఉత్తర్వులకు కూడా విలువ లేకుండా పోయిందా? అన్న ప్రశ్న తలెత్తక మానదు. మహారాష్ట్రలోని శంభాజీనగర్‌లో 18వ శతాబ్దానికి చెందిన మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఒక వర్గనుంచి డిమాండ్లు ఎక్కువ కావడం, దానిని మరోవర్గం వ్యతిరేకించడం, ఈలోగా మతపరమైన వస్తువులు దహనం చేసినట్టు కొంతమంది సామాజిక మాధ్యమాల ద్వారా వదంతులు వ్యాప్తి చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మైనారిటీ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు ఫరీమ్ ఖాన్, మరో నిందితుడు యూసఫ్ షేక్ ఈ వదంతులు వ్యాప్తి చేశారని పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అంతేకాదు వారి నిర్మాణాలను కూల్చివేయడానికి సిద్ధమయ్యారు. దీంతో వీరు ముంబై హైకోర్టును ఆశ్రయించగా కోర్టునుంచి స్టే ఉత్తర్వులు వచ్చేలోపుగానే ఫరీమ్ ఖాన్ ఇళ్ల నిర్మాణాలన్నీ బుల్డోజర్‌తో కూల్చివేశారు. మరో నిందితుడు యూసఫ్ షేక్ ఇళ్లనిర్మాణం మాత్రం కోర్టు ఆదేశాలతో కూల్చకుండా అధికారులు ఆపేశారు. దీనిపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇళ్ల యజమానులను విచారించకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడాన్ని తప్పుపట్టింది. కూల్చివేతలు చట్టవిరుద్ధంగా జరిగినట్టు నిరూపణ అయితే జరిగిన నష్టపరిహారం అధికారులు చెల్లించవలసి వస్తుందని హెచ్చరించింది. ఇదే విధంగా మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండేను ద్రోహి అని ప్రముఖ స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా వ్యాఖ్యానించడంతో ఆయన ప్రదర్శన ఇచ్చిన హాబిటాబ్ క్లబ్ నిర్మాణాన్ని బృహన్ ముంబై కార్పొరేషన్ కూల్చివేసింది. దీన్ని బట్టి పాలకవర్గాలను తీవ్రంగా వ్యతిరేకించే వారి ఇళ్లు బుల్డోజర్లతో నేలమట్టం కాకతప్పదు అన్న ఒక హెచ్చరిక ప్రజలకు అందుతోంది. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వం లోని ప్రభుత్వం మొదలు పెట్టిన ఈ బుల్డోజర్ న్యాయం ఉత్తరప్రదేశ్‌ను దాటి మధ్యప్రదేశ్‌లోకి తరువాత మహారాష్ట్ర వంటి కమలనాథుల పాలిత రాష్ట్రాల్లోకి కార్చిచ్చులా వ్యాపిస్తోంది. అక్రమ నిర్మాణాలు కావచ్చు లేదా నిందితులు నేరస్థులు కావచ్చు.. అన్నిటికీ బుల్డోజర్ తీర్పు చెప్పడం మన ప్రజాస్వామ్య దేశం లో ఎంతవరకు న్యాయం? 2022లో సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోకుండా ఢిల్లీ జహంగీర్‌పురిలో ఉత్తర ఢిల్లీ నగరపాలక సంస్థ బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం సంచలనం కలిగించింది. ముస్లింలపై విద్వేషకాండే ఈ కూల్చివేతలకు కారణం. లౌజిహాద్, హిజాబ్ వ్యతిరేకత వంటి కుట్రలు,







కుయుక్తుల తర్వాత అల్లర్లలో పాల్గొన్నారన్న సాకు చూపించి ముస్లింల నివాసాలను నేలమట్టం చేసేశారు. మధ్యప్రదేశ్‌లో కూడా ఇలాంటి సంఘటనలు దారుణంగా జరిగాయి. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే దాని వెనుక ఉన్న కారణాలేమిటో, ఎవరి ప్రమేయం ఉందో లోతుగా దర్యాప్తు చేసి నిజాల నిగ్గుతేల్చడం, ఆ తరువాత న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులను శిరసావహించడం పాలకవర్గాల ప్రథమ కర్తవ్యం. కానీ ఎలాంటి విచారణ లేకుండా కేవలం మతోన్మాదంతో ఆటవిక న్యాయం అనుసరించడం నాగరికుల లక్షణం కాదు. దేశంలో మత సామరస్యాన్ని కాపాడాలనీ, విద్వేషాలను రగిలించకూడదనీ, లౌకికవాదం ముఖ్యమని రాజ్యాంగం చెబుతోంది. కానీ కొంతమంది పాలకులకు ఇది తలకెక్కడం లేదు. తమను ఎవరు విమర్శించినా, పాలనలోని లోపాలను ఎత్తిచూపినా తట్టుకోలేకపోతున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు తన లోపాలను ఎత్తిచూపే ఆర్‌కె లక్ష్మణ్ కార్టూన్ ఏదైనా ఒకరోజు రాకపోతే ఫోన్ చేసి అడిగేవారట. ఆ కార్టూన్ ద్వారా తమ పాలనలోని లోపాలను సరిదిద్దుకునే వారట. లోపాలను అంగీకరించడం, హాస్యాన్ని, ఆనందంగా ఆస్వాదించడం, వ్యంగ్య వ్యాఖ్యల్లోని భావాలను అర్థం చేసుకోవడం తదితర ఉదాత్త లక్షణాల నాయకులు ఇప్పుడు కనిపిస్తారా? స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా హాస్య ప్రదర్శనలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను గద్దార్ (ద్రోహి) అని వ్యాఖ్యానించడం ఇప్పుడు పెద్ద రాద్ధాంతంగా తయారైంది. ఆ సెటైర్ అర్థమైంది కానీ దేనికైనా పరిమితి ఉండాలని షిండే వ్యాఖ్యానించారు. ఇది షిండే వ్యాఖ్య వరకు పరిమితం కాలేదు. ఆయన కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు. దీన్ని బట్టి మనకు అర్థమైనదేంటంటే పాలకుల ఒంటిమీద ఈగ కూడా వాలకూడదు. అలా జరిగితే విధ్వంసం తప్పదు. పైగా ఈ విధ్వంసాన్ని సమర్థించే నాయకులే ఎక్కువగా ఉండడం మరీ చోద్యం. బిజెపి ఎంపి, బాలీవుడ్ నటి కంగనా రనౌత్ కునాల్ కామ్రా వేదికను కూల్చడం సరైన చర్యే అని కితాబు ఇచ్చారు. కేవలం రెండు నిమిషాల ఫేమ్ కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయాలా అని విమర్శించారు. గతంలో కంగనా రనౌత్ మూవీ మాఫియా కంటే పోలీస్‌లంటేనే భయంగా ఉందని వ్యాఖ్యానిం చడం, దానికి ఆమె కార్యాలయంలోని కొంతభాగం కూల్చివేతకు గురికావడం తెలిసిందే. చట్టపరంగా దోషులను శిక్షించాలనే నీతికి నిలువెత్తు సమాధికట్టి బుల్డోజర్ల న్యాయం ఏలుబడి సాగిస్తుంటే ఎవరు ఆపగలరు? దీనికి పరిష్కారం చూపేది ప్రజలే !



## పాత పథకాలకు పాతరేనా?

దశాబ్దాలుగా గూడు కట్టుకుపోయిన మూసభావన, వివక్షను తరిమివేస్తూ విలక్షణ ఆలోచనలతో మానవీయ కోణంలో ప్రవేశపెట్టిన కెసిఆర్ సంక్షేమ పథకాలు రద్దు దిశగా రేవంత్ సర్కారు ఆలోచన చేస్తున్నది. కెసిఆర్ పథకాలను రద్దు చేస్తం అని నేరుగా చెప్పే దమ్ము ధైర్యం లేక ఆ పథకాల ఊసెత్తే సాహసం చేయడం లేదు. అంతేకాదు కాంగ్రెస్ రెండోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ లోనూ కెసిఆర్ పథకాలకూ దమ్మిడి సొమ్ము కేటాయించకపోవడం వివక్ష, పక్షపాత ధోరణిని స్పష్టం చేస్తున్నది. 2025-26 వార్షిక బడ్జెట్‌లో రైతుబంధు పేరు మార్చి రైతుభరోసాకు అరకొరగా కేటాయించారే తప్ప కెసిఆర్ అమ్ములపొదిలోని అస్త్రాలైన పథకాలను పేరెత్తే ధైర్యం చేయడం లేదు. అధికారంలోకి వచ్చిన తొలినాటి నుండే కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి ఆచరణలో అమలు చేస్తూ ప్రతీకారం, కక్షపూరిత వైఖరిని ప్రదర్శిస్తున్నట్టు తేటతెల్లమవుతున్నది. కెసిఆర్ ఏ పథకం ప్రవేశపెట్టినా దాని వెనుక ఓ నేపథ్యం, ఓ కారకం ఉంటుంది అంటే ప్రజల కష్టాల్లోంచి పుట్టిన పథకాలను పదేండ్ల పాటు తెలంగాణ ప్రజలకు అందించారు. నిత్యం మనుషుల్ని చదివి పుస్తకాలతో మాట్లాడిన ప్రతీ సందర్భంలో ఒక్కో పథకానికి పునాది వేశారు. కెసిఆర్ సర్కారు అమలు చేస్తున్న ప్రతి పథకానికీ ఓ బలమైన నేపథ్యం ఉంది. కెసిఆర్ జీవితానుభవాలతో అది ముడిపడి ఉంది. ఆయన అంతర్మథనంలోంచి పుట్టుకొచ్చి ఉంటుంది. ఏదో తండాలో పల్లెనిద్రకు వెళ్లినప్పుడు అనుకోని సంఘటనలో ఓ గిరిజనుడి ఇల్లు అగ్నిప్రమాదానికి బూడిదై కష్టార్జిత సొమ్మూ కాలిపోతే ఆ ఇల్లాలి ఏడుపులు కెసిఆర్‌ను ఉద్వేగానికి గురిచేశాయి. అప్పుడే, మనసులో 'కల్యాణ లక్ష్మి' కి బీజంపడింది. కాని తాము అధికారంలోకి వస్తే కెసిఆర్ కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామన్న రేవంత్ సర్కారు ఈసారి బడ్జెట్‌లో సున్నా కేటాయింపులు చేయడం విడ్డూరం. కెసిఆర్ దుబ్బాకలో చదువుకునే రోజుల్లో బీడీ కార్మికుల బతుకులు, వెతలను చూసి అధికారంలోకి వచ్చినంక పెన్షన్ స్కీమ్‌కు పునాది వేశారు. ఒంటరి మహిళలు, వృద్ధులు, నేత, గీత, బీడి కార్మికులతో పాటు దివ్యాంగులు పెన్షన్లు అన్నీ కలుపుకుని ఇవాళ పాత వాళ్లే 46 లక్షల మంది ఉన్నారు. వారందరికీ అధికారంలోకి వస్తే పెన్షన్లు పెంచుతామని బాసచేసి అందల మెక్కిన కాంగ్రెస్ మొండి చేయి చూపుతూ తన సహజ స్వరూపాన్ని ప్రదర్శిస్తున్నది. కెసిఆర్ నాయకుడిగా కంటే రైతుగానే సీనియర్. రైతు కుటుంబంలో పుట్టి పొలాల మధ్య పెరిగి సేద్యం చేశారు. తీవ్రమైన కూలీల కొరత, కమ్ముకొస్తున్న కరవు, కరెంట్ కోతలు, పెట్టుబడి సాయం లేక అన్నదాతల వెతలనుండి పుట్టిన పథకాలే 24 గంటలు ఉచిత విద్యుత్, రైతుబంధు సహా ఇతర పథకాలు.



# సన్‌రైజర్స్‌ను అడ్డుకోవడానికి ప్రత్యర్థులకు ఆకాశ్ చోప్రా సూచనలు

గత ఐపీఎల్ సీజన్? నుంచి సర్?రైజర్స్? హైదరాబాద్? జట్టు అన్?స్టాపబుల్?గా దూసుకెళ్తోంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసిన్, నితీశ్? కుమార్ రెడ్డి వంటి ప్లేయర్లు 2024లో అద్భుతంగా రాణించారు. అయితే ఇప్పుడు స్టార్ హిట్టర్? ఇషాన్? కిషన్? రాకతో జట్టు మరింత ప్రమాదకరంగా తయారైంది. 2025 సీజన్?లో తొలి మ్యాచ్?లోనే రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది ఎస్?ఆర్?హెచ్?. రాయల్స్?కు 286/6 టార్గెట్ హైదరాబాద్? ఇచ్చింది. ఈ జట్టులోని టాప్? ఆరుగురు ప్లేయర్లు 200 లేదా అంతకంటే ఎక్కువ స్ట్రైక్? నమోదు చేశారు.ఇషాన్ కిషన్? 47 బంతుల్లో 106 పరుగులు సాధించగా, ట్రావిస్ హెడ్ 31 బంతుల్లో 67 పరుగులు చేశాడు. అభిషేక్ (24), హెన్రిచ్ (34), నితీష్ (30), అనికేత్ వర్మ (7) దూకుడుగా బ్యాటింగ్ చేశారు. రాజస్థాన్? ఎంత ప్రయత్నించినా 242/6 స్కోరు చేసి 44 పరుగుల తేడాతో మ్యాచ్‌ను కోల్పోయింది. గురువారం లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో మ్యాచ్? జరుగుతున్న నేపథ్యంలో సన్?రైజర్స్?పై భారత్? మాజీ క్రికెటర్? ఆకాశ్? చోప్రా ఆసక్తికరవ్యాఖ్యలు చేశాడు. ఎస్?ఆర్?హెచ్? బ్యాటర్లపై స్ట్రైక్? రేటుపై ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. సన్?రైజర్స్?ను అడ్డుకోవడానికి ప్రత్యర్థులకు పలు సూచనలు చేశాడు. "ఎవరు అలా (క్రికెట్) ఆడతారు? ఆ జట్టు బ్యాటర్ల స్ట్రైక్ రేట్ల గురించి సన్?రైజర్స్ ఓ వీడియోను అప్‌లోడ్ చేసింది. వారిలో ఒక్కరికి కూడా 200 కంటే తక్కువ స్ట్రైక్ రేట్ లేదు. వారందరూ 200 మార్కును తాకుతున్నారు. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయడం మంచిది. ఎల్?ఎస్?జీ పరుగులు చేసి ఎస్?ఆర్?హెచ్?పై ఒత్తిడి పెంచాలి. సన్?రైజర్స్?ను పరీక్షించగల ఏకైక మార్గం అదే. ఎందుకంటే వారు ముందుగా బ్యాటింగ్ చేస్తే, మీకు ఎలాంటి అవకాశం ఇవ్వరు" అని అన్నాడు.

# ముంబైలో నివాసం విషయంలో వచ్చిన విభేదాలే కారణమా!

**● యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకులపై చర్చ**

టీమిండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ ఇటీవలె తన మాజీ భార్య ధనశ్రీ వర్మతో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం అతను ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు తరఫున ఆడుతూ బిజీ ఉన్నాడు. అయితే.. కోర్టులో పరస్పర అంగీకరంతో విడిపోతున్నట్లు ఈ చాహల్, ధనశ్రీ ప్రకటించినప్పటికీ.. వారి విడాకులకు ఒక బలమైన కారణం ఉందనే సంచలన విషయం తాజాగా బయటపడింది. అసలు విషయం ఏంటంటే.. 2020లో చాహల్, ధనశ్రీ వర్మ వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి ధనశ్రీ హర్యానాలోని చాహల్ ఇంట్లో భర్త, అత్తమామలతోనే కలిసి ఉంటుంది. డ్యాన్స్ షోలతో పాటు ఇతర అత్యవసర పనులు ఉన్న టైమ్‌లో హర్యానా నుంచి ముంబైకి వెళ్లి వస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే మనం ముంబైలోని ఉందామని చాహల్‌ను కోరింది ధనశ్రీ. కానీ, అందుకు చాహల్ ఒప్పుకోలేదు. తన తల్లిదండ్రులతో పాటు ఇక్కడే హర్యానాలోనే ఉండాలని అనుకుంటున్నట్లు చెప్పాడు. ఈ విషయంలో ఇద్దరి మధ్య విభేదాలకు కారణం అయింది. తల్లిదండ్రులతో కలిసి హర్యానాలోనే ఉందామని చాహల్, లేదు.. మనం ముంబైలో వేరే కాపురం పెడదామంటూ ధనశ్రీ పట్టుబట్టారు. ఎక్కడ ఉండాలనే విషయంలో ఇద్దరి మధ్య ఏకాభ్రియం రాకపోవడంతో.. విడాకులు తీసుకోవాలని ఫిక్స్ అయ్యారు. అందు కోసం ఫ్యామిలీ కోర్టులో విడాకులకు అప్లై చేయగా.. వారికి కోర్టు ఆరు నెలల కూలింగ్ పిరియడ్ ఇచ్చింది. కానీ, ఫ్యామిలీ కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. తమకు వెంటనే విడాకులు కావాలని, తాము రెండేళ్లుగా విడివిడిగానే జీవిస్తున్నామంటూ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు వీరికి విడాకులు మంజూరు చేసింది. ఇలా వేరే కాపురం పెట్టాలనే ఆలోచన ఇద్దరి మధ్య వివాదానికి కారణమై.. చివరికి విడిపోయేలా చేసిందని విశ్వసనీయ సమాచారం. అయితే విషయంపై అటు ధనశ్రీ కానీ, చాహల్ కానీ లేదా వారి కుటుంబ సభ్యులు కానీ ఈ విషయంపై స్పందించలేదు. ఇద్దరు పరస్పర అంగీకారంతోనే విడిపోతున్నట్లు విడాకుల పిటీషన్‌లో పేర్కొన్నారు.



# బీసీసీఐకి బిగ్ షాక్ తగలబోతోందా?

## ఆదాయంలో భారీగా కోత విధించనున్న ఐసీసీ!!

ప్రపంచంలోనే సంపన్నమైన బోర్డు భారత క్రికెట్ నియంత్రణ మండలి. ఇప్పుడు బీసీసీఐకి బిగ్ షాక్ తగలబోతోంది. ఇకనుంచి ప్రతిఏటా అంతర్జాతీయ క్రికెట్ మండలి నుంచి వచ్చే ఆదాయం భారీగా తగ్గిపోనుంది. వరల్డ్ క్రికెట్ సంఘం ఒత్తిడి మేరకు బీసీసీఐ తాను అందుకుంటున్న సింహ బాగం వాటాను కోల్పోతుంది. ప్రపంచ క్రికెట్లో ఆదాయ పంపిణీలో అసమానతలు ఉన్నాయని..ధనిక బోర్డుకు వచ్చే వాటాను తగ్గించుకోవాలని ప్రపంచ క్రికెట్ సంఘం ఈ మధ్యే ఐసీసీకి సూచన చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బీసీసీఐకి సమర్పిస్తున్న 40శాతం వాటాను 10శ్లానికి తగ్గించుకోవాలని సూచించింది డబ్ల్యూసీఏ. అయితే ఈ విషయంపై ఐసీసీ చైర్మన్ జైషా, పాలక మండలి ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఐసీసీ తర్వాత ప్రపంచ క్రికెట్లో బీసీసీఐ పెద్దన్నలా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్యే పాకిస్తాన్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా మ్యాచులను దుబాయ్ లో నిర్వహించడంపై విమర్శలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలోనే




ఆదాయ అసమానతల గురించి బీసీసీఐ వాటా 30శాతం తగ్గించడం గురించి ప్రపంచ క్రికెట్ సంఘం సూచన చేయడం బీసీసీఐకి ఇప్పుడు మరింత తలనొప్పిగా మారనుంది. 2023లో దాని ఆదాయ నమూనాను సవరించింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) 2024 నుండి 2027 వరకు ఏటా %వి%230 మిలియన్లు (రూ. 1960 కోట్లు) అందుకుంటుంది. అది %×జజ% వార్షిక ఆదాయం %వి%600 మిలియన్లు (రూ. 5140 కోట్లు)లో దాదాపు 38.50% అవుతుంది. ఆ సమయంలో ఈ చర్యను చాలా మంది విమర్శించారు. మొత్తం 11 మందిలో మరే ఇతర పూర్తి స్థాయి సభ్యునికి కూడా రెండంకెల వాటా లభించలేదు కాబట్టి. 90 కంటే ఎక్కువ మంది అసోసియేట్ సభ్యులు సంవత్సరానికి దాదాపు %వి%67.50 మిలియన్లు (రూ. 578 కోట్లు) పొందుతారు. ఐసిసి ఆదాయ వాటాను తగ్గించి, నిర్మాణాత్మక మార్పులు చేయాలని డబ్ల్యుసిఎ తెలిపింది. %జురాచీఎతీఱఎఱఅటశీ% ప్రకారం, %ఔజూ, ×జజ%ని %దీజజ×% ఆదాయ వాటాను 40% (ఖచ్చితంగా 38.50) నుండి 10%కి తగ్గించాలని కోరుతోంది. వారు ప్రస్తుత నమూనాను అధ్యయనం చేశారు. %×జజ% ఉత్పత్తి చేసే మొత్తం ఆదాయంలో 70% సంవత్సరంలో కేవలం మూడు నెలల్లోనే సంపాదిస్తున్నట్లు కనుగొన్నారు. ఇంకా, బిగ్ 3 (భారతదేశం, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా) దేశాలు మొత్తం ఆదాయంలో 83% పంచుకున్నాయని వారు తెలిపారు. ఐసిసి ఆటను ఎలా చూస్తుందో ఆధునీకరించే తాత్కాలిక స్వతంత్ర ప్రపంచ సంస్థను ఏర్పాటు చేయాలని వారు సూచిస్తున్నారు. టెస్టులలో మాత్రమే కాకుండా అంతర్జాతీయ క్రికెట్‌లోని ఇతర ఫార్మాట్లలో కూడా ప్రమోషన్, బహిష్కరణ వ్యవస్థను తీసుకురావాలని %ఔజూ% కోరుకుంటోంది. ఐసిసి కూడా అదే చేయాలని కోరుకుంటుందని చర్చలు జరిగాయి.

# ఒక్క తప్పిదమే మా ఓటమిని శాసించింది

**- రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్**

బ్యాటింగ్ వైఫల్యమే తమ ఓటమిని శాసించిందని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ అన్నాడు. అదనంగా 20 పరుగులు చేయాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో గౌహతి వేదికగా జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 8 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన రియాన్ పరాగ్.. ప్రణాళికలను అమలు చేయలేకపోయామని చెప్పాడు. క్వింటన్ డికాక్ అసాధారణ బ్యాటింగ్‌తో తమ విజయవకాశాలను దెబ్బ తీసాడన్నాడు.'ఈ వికెట్‌పై 170 పరుగులు మంచి స్కోర్. మేం 170 పరుగుల లక్ష్యంగా బ్యాటింగ్ చేశాం. ఈ వికెట్ గురించి తెలిసే నేను దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాను. కానీ మేం 20 పరుగులు తక్కువగా చేశాం. బౌలింగ్‌లో క్వింటన్ డికాక్‌ను త్వరగా ఔట్ చేయాలనేది మా ప్లాన్. కానీ అది జరగలేదు. దాంతో మేం మిడిల్ ఓవర్లలో అతన్ని ఔట్ చేయాలని ప్రయత్నించాం. కానీ అతను అసాధారణ బ్యాటింగ్‌తో విజయాన్ని లాగేసుకున్నాడు. అతనికి హ్యాట్సాఫ్. నేను నెంబర్ 3లో బ్యాటింగ్ చేయడం సంతోషంగా ఉంది. గతేడాది నేను నాలుగో స్థానంలో ఆడాను. చాలా సంతోషంగా ఆ బాధ్యతను నిర్వర్తించాను.ఈ ఏడాది మా టీమ్‌మేనేజ్‌మెంట్ మూడో స్థానంలో ఆడాలని చెప్పింది. కాబట్టి జట్టు కోరుకున్న స్థానంలో బ్యాటింగ్ చేసేందుకు నేను ప్రొఫెషనల్‌గా సిద్ధంగా ఉండాలి. ఈ విషయంలో నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. గతేడాదితో పోలిస్తే.. ఈ సారి మా జట్టు చాలా యంగ్‌గా ఉంది. సమష్టిగా రాణించాల్సిన అవసరం ఉంది. ధ్రువ్ జురెల్(28 బంతుల్లో 5 ఫోర్లతో 33), యశస్వి జైస్వాల్(24 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 29) టాప్ స్కోరర్లుగా నిలిచారు. కేకేఆర్ బౌలర్లలో వరుణ్ చక్రవర్తి(2/17), మోయిన్ అలీ(2/23), హర్షిత్ రాణా(2/36), వైభవ్ అరోరా(2/33) రెండేసి వికెట్లు తీయగా.. స్పెన్సర్ జాన్సన్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం కేకేఆర్ 17.3 ఓవర్లలో 2 వికెట్లకు 153 పరగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. క్వింటన్ డికాక్(61 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 97 నాటౌట్) , అంగ్‌క్రిష్ రఘువంశీ(17 బంతుల్లో 2 ఫోర్లతో 22 నాటౌట్) రాణించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో వానిందు హసరంగా ఒక్కడే వికెట్ తీసాడు.




# ఇండియా-ఏ తరఫున ఆడనున్న కోహ్లీ, రోహిత్ శర్మ!

టీమిండియా ఆటగాళ్లంతా ప్రస్తుతం ఐపీఎల్‌తో ఫుల్ బిజీగా ఉన్నారు. ప్రతీ రోజు మ్యాచ్‌తో క్రికెట్ ఫ్యాన్స్ కూడా ఐపీఎల్ ఫీవర్‌తో ఊగిపోతుండగా.. మరోవైపు బీసీసీఐ ఓ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. టీమిండియా స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను ఇండియా-ఏ తరఫున ఆడాల్సిందిగా కోరే ఆలోచనలో బీసీసీఐ ఉన్నట్లు సమాచారం. అదేంటి.. ఈ దిగ్గజ క్రికెటర్లు ఎందుకు ఇండియా-ఏ జట్టు తరఫున ఆడాలి? అని అనుకుంటున్నారా? అందుకు ఓ కారణం ఉంది. ఐపీఎల్ ముగిసిన తర్వాత టీమిండియా ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల లాంగ్ సిరీస్ ఆడేందుకు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. జూన్ 20 నుంచి ఈ టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది.2025-27 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్ ఈ సిరీస్ నుంచి ప్రారంభం అవుతుంది. డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఎంతో కీలకమైన ఈ సిరీస్‌లో టీమిండియా ఎలాగైన మంచి ప్రదర్శన చేయాలని బీసీసీఐ భావిస్తోంది. అందుకోసమే ఈ సిరీస్ కోసం భారత ఆటగాళ్లను రెడీ చేసేందుకు బీసీసీఐ ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే ఈ సిరీస్‌కు ముందు, ఇండియా-ఏ జట్టును మే 30 నుండి రెండు టూర్ మ్యాచ్‌ల కోసం ఇంగ్లండ్ కు పంపనుంది. మొదటి నాలుగు రోజుల మ్యాచ్ మే 30 నుండి కాంటర్‌బరీలోని సెయింట్ లారెన్స్‌లోని స్పిట్‌ఫైర్ గ్రౌండ్‌లో జరుగుతుంది. రెండవ మ్యాచ్ ఒక వారం తర్వాత జూన్ 6న నార్తాంప్టన్‌లోని కౌంటీ గ్రౌండ్‌లో ప్రారంభం కానుంది. ఈ రెండింటిలో తొలి మ్యాచ్‌లో ఇండియా-ఏ జట్టులో సీనియర్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఉండే ఛాన్స్ ఉంది. రెడ్ బాల్ క్రికెట్‌లో గత కొంతకాలంగా ఈ సీనియర్ క్రికెటర్లు సరైన ప్రదర్శన చేయలేదు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కోహ్లీ ఒక సెంచరీ చేసినప్పటికీ.. పెద్దగా ప్రభావం చూపలేదు. కేవలం 23.75 యావరేట్‌తో బ్యాటింగ్ చేశాడు. ఇక రోహిత్ అయితే దారుణంగా విఫలం అయ్యాడు. ఒక మ్యాచ్‌కు తనే స్వయంగా దూరంగా ఉన్నాడు. వీరిద్దరూ ఇంగ్లండ్ సిరీస్‌లో ఎంతో కీలకం. వీరిని ఫామ్‌లోకి తీసుకొచ్చేందుకే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఐపీఎల్ ప్లే ఆఫ్స్ 20, 21, 23 తేదీల్లో జరగనున్నాయి. అలాగే ఫైనల్ మే 25న జరుగుతోంది. ఒక వేళ ముంబై, ఆర్సీబీ ఫైనల్‌కు చేరితే.. రోహిత్, కోహ్లీ బిజీ షెడ్యూల్‌తో తీవ్ర ఇబ్బంది పడే అవకాశం ఉంది. మరి దీన్ని బీసీసీఐ ఎలా పరిష్కరిస్తుందో చూడాలి.

# ఆర్సీబీపై ఆడటం గొప్పగా ఉంటుంది

**● సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్**

ఐపీఎల్ 2025లో భాగంగా మరో రసవత్తర పోరుకు రంగం సిద్ధమవుతోంది. సీఎస్కే - ఆర్సీబీ జట్లు హెూరాహెూరీగా తలపడనున్నాయి. ఈ సందర్భంగా సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్.. మ్యాచుకు ముందు కీలక కామెంట్స్ చేశాడు. ఆర్సీబీ స్టార్ విరాట్ కోహ్లీతో తలపడితే ఎలా ఉంటుందో వివరించాడు.జియోస్టార్ స్టార్ నహీ ఫార్‌లో రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ.. "ఆర్సీబీతో మ్యాచ్ ఆడేందుకు నిజంగా ఎక్సైటింగ్ గా ఉన్నాను. ముఖ్యంగా ఆర్సీబీ కొత్త కెప్టెన్ రజత్ పటీదార్ పై ఆడేందుకు రెడీగా ఉన్నాను. రజత్ పటీదార్ ను సారథిగా ఎంపిక చేసి ప్రకటించినప్పుడు వెంటనే నేను అతడికి మెసేజ్ చేసి అభినందించాను. మేం గత కొన్నేళ్లుగా మంచి స్నేహితులుగా ఉన్నాం. ఒకరినొకరు బాగా తెలుసు. పైగా ఆర్సీబీ బలమైన జట్లలో ఒకటి." అని చెప్పుకొచ్చాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లీతో తలపడటం ఎలా ఉంటుందో వివరించాడు సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్. "వాళ్లు ప్రతిఏడాది గొప్పగానే చేస్తారు. ఈ ఏడాది కూడా గొప్పగానే ప్రారంభించారు. అయితే ప్రత్యర్థి జట్టులో విరాట్ కోహ్లీ ఉంటే, బరిలోకి దిగి ఆడుతుంటే, అతడితో మరింత తలపడాలనే ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. మ్యాచ్ ఆసక్తికరంగా ఉంటుంది. చాలా కాలం నుంచి అతడు అద్భుతంగా ఆడుతున్నాడు. ఆర్సీబీ, దేశం తరఫున నిలకడగా అద్భుతంగా ఆడుతున్నాడు. కాబట్టి ఆర్సీబీపై ఆడటం గొప్పగా ఉంటుంది. అందుకే ముంబయి ఇండియన్స్ తర్వాత మేం అత్యంత ఎక్కువ ఆసక్తిగా ఎదురుచూసే రెండో మ్యాచ్ ఇదే" అని రుతురాజ్ పేర్కొన్నాడు.



తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక





# వరుస సినిమాలతో హిట్ కొట్టేస్తున్న రష్మిక

**• ఒక్కో సినిమాకు రూ.10 కోట్లు • ఆమె కారు ఖరీదే రూ. 2 కోట్లు**

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా.. ప్రస్తుతం వరల్డ్ వైడ్ మారుమోగుతున్న పేరు. యానిమల్, పుష్ప 2 సినిమాతో బ్లాక్ బస్టర్స్ అందుకున్న ఈ బ్యూటీ.. ఇటీవలే ఛావా సినిమాతో మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. దీంతో గత రెండేళ్లలో మూడు పాన్ ఇండియా చిత్రాలకు ఏకంగా రూ.3 వేల కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. అంతేకాదు.. ప్రస్తుతం తెలుగుతోపాటు హిందీలోనూ వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది ఈ అమ్మడు. ఇటీవలే సికందర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ నటించిన ఈ మూవీకి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇదిలా ఉంటే.. ఇటీవల పోర్బ్స్ నివేదిక రష్మిక సంపాదనను బయటపెట్టింది. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. రష్మిక ఆస్తులు రూ.66 కోట్లకు పైగా ఉన్నట్లు సమాచారం. అలాగే ఒక్కో సినిమాకు దాదాపు రూ.10 కోట్ల వరకు వసూలు చేస్తుందట. ఇదిలా ఉంటే.. సాధారణంగా సినీరంగంలో హీరోహీరోయిన్స్ ఖరీదైన స్వాంకీ కార్లలో దిగడం కొందరు బాలీవుడ్ స్టార్లకు సాధ్యం అని భావిస్తాం.. తాజాగా నేషనల్ క్రష్ సైతం ఖరీదైన కారుకు ఓనర్ అయ్యింది. ఇటీవలే ఆమె మెర్సిడెస్ బెంజ్ ఎస్ 450ని కొనుగోలు చేసింది. ఈ కారు ధర దాదాపు రూ.2 కోట్లకు పైగా ఉంటుందని టాక్. నిజానికి సినీతారలకు ఆటోమొబైల్స్ పట్ల ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. చాలా మంది తారలు రోల్స్ రాయిస్, లంబోర్గినీ, మే బ్యాక్ వంటి ఖరీదైన కార్లలో సందడి చేస్తుంటారు. రష్మిక సైతం లగ్జరీ కారులో షికారు చేస్తూ ఎక్కడా తగ్గడం లేదు. ప్రస్తుతం రష్మిక గ్యారేజీలో5 రకాల లగ్జరీ బ్రాండ్ కార్లు ఉన్నాయి. ఈ కార్ల కోసం కోట్లాది రూపాయలను వెచ్చిస్తోంది.

# గేయ్ మార్చేసిన ధన్య బాలకృష్ణ

ధన్య బాలకృష్ణ.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే.. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీల్లో ఎన్నో చిత్రాల్లో సహాయ నటిగా కనిపించింది. చాలా కాలంగా తెలుగులో కనిపించలేదు. ఇప్పుడు మరోసారి తెలుగులో సినిమా చేసి మెప్పించనుంది. ధన్య బాలకృష్ణ నటించిన బాపు సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ధన్య బాలకృష్ణ ఎక్కువగా సైడ్ రోల్స్ చేసింది. పేరుకు సైడ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించినా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది నటి ధన్య బాలకృష్ణ. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, సాఫ్ట్‌వేర్ సుధీర్ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుందీ ముందుగుమ్మ. నటన, అందంతో ఆకట్టుకుంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంటుంది. వరుస అవకాశాలను సొంతం చేసుకుంటూ దూసుకెళుతోంది. తెలుగులో సాఫ్ట్ వేరు సుధీర్, నేను శైలజ, రాజు గారి గది, కార్బన్ వంటి చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది. అటు వెండితెరపైనే కాకుండా డిజిటల్ ప్లాట్ ఫాంలోనూ పలు వెబ్ సిరీస్ చేస్తూ రాణిస్తోంది. అలాగే సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటుంది ఈ చిన్నది తాజాగా దాన్యబాలకృష్ణ ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ధన్య బాలకృష్ణ ఫోటోల పై నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. హీరోయిన్స్ ను మించిన అందం మీది అంటూ కుర్రాళ్ళు కామెంట్స్ చేస్తున్నారు.



# ఎన్టీఆర్‌తో తెలుగులో మాట్లాడిన జపాన్ అభిమాని

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర ప్రమోషన్స్‌లో బిజిగా ఉన్న విషయం తెలిసిందే. ఈ చిత్రం జపాన్‌లో మార్చి 28న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్ కోసం జపాన్ వెళ్లిన తారక్ అక్కడి మీడియాతో ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు. అయితే ప్రమోషన్స్ అనంతరం అభిమానులను కలుసుకున్న తారక్‌కి ఒక లేడి అభిమాని షాక్ ఇచ్చింది. ఆమె తారక్ వద్దకి వచ్చి.. తారక్ అన్న నేను ఆర్‌ఆర్‌ఆర్ సినిమా చూసి తెలుగు నేర్చుకున్నాను. నేను మీతో తెలుగులో మాట్లాడలని రెండు ఏండ్ల నుంచి ఈ తెలుగు బుక్‌ని పట్టుకుని తిరుగుతున్నాను. మీరు నా లైఫ్‌కి స్ఫూర్తి.. అని ఆమె చెప్పాగా.. తారక్ మాట్లాడుతూ.. మీరు మా అందరికీ పెద్ద స్ఫూర్తి అంటూ ఆ అభిమానికి ఆటోగ్రాఫ్‌ని ఇచ్చిన వీడియోను పంచుకున్నాడు. నేను జపాన్ వెళ్లిన ప్రతిసారి నాకు అందమైన జ్ఞాపకాలను అందిస్తుంది. కానీ ఈసారి పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. ఒక జపనీస్ అభిమాని నాతో సినిమా చూసిన తర్వాత తెలుగు నేర్చుకున్నానని చెప్పడం నన్ను నిజంగా కదిలించింది. సినిమా, భాషల పట్ల ప్రేమికుడిగా ఉన్న నాకు, ఒక సినిమా రెండు సంస్కృతుల మధ్య సేతువుగా పనిచేసి, ఒక అభిమానిని ఒక కొత్త భాష నేర్చుకునేలా ప్రేరేపించడం అనేది నేనెన్నటికీ మరచిపోలేని విషయం. భారతీయ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రయాణిస్తూ ఇలాంటి అద్భుతాలను సృష్టిస్తుండటం మరోసారి దాన్ని జరుపుకోవడానికి కారణం అయింది. జపనీస్ అభిమాని నాతో తెలుగులో మాట్లాడినప్పుడు, ఆమె కళ్లలో పట్ల ఉన్న ఆరాధన.. తెలుగు భాష పట్ల ఆమె చూపిన అంకితభావం నన్ను ఆశ్చర్యంలో ముంచెత్తాయి. ఒక సినిమా కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా, భాషలను, సంస్కృతులను కలపడానికి ఇంతటి శక్తిని కలిగి ఉంటుందని ఆ క్షణంలో నేను గ్రహించాను. ఇది నా జపాన్ పర్యటనలోనే అత్యంత ప్రత్యేకమైన అనుభవంగా మిగిలిపోయిందంటూ తారక్ రాసుకోచ్చాడు.





# నితిన్‌కు క్షమాపణలు చెప్పిన ఆది పినిశెట్టి

టాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ నటించిన తాజా చిత్రం రాబిన్ హుడ్. ఛలో, భీష్మ చిత్రాలను తెరకెక్కించిన వెంకీ కుడుముల ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఎక్స్‌ట్రార్డీనరి మ్యాన్ తర్వాత నితిన్ తో మరోసారి జత కట్టింది శ్రీలీల. అలాగే ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాలో క్యామియో రోల్ పోషించనున్నాడు. ఇక కేతిక శర్మ స్పెషల్ సాంగ్ లో సందడి చేసింది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న రాబిన్ హుడ్ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో నితిన్ సినిమాకు ఆల్ ది బెస్ట్ చెప్పాడు మరో నటుడు ఆది పిని శెట్టి. అదే సమయంలో ఒక విషయంలో తనను క్షమించాలని నితిన్ ను కోరాడు. ఈ మేరకు ఆది పినిశెట్టి చేసిన ట్వీట్ ఇప్పుడు వైరలవుతోంది. గత నెలలో ఆది పినిశెట్టి హీరోగా నటించిన శబ్దం సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో లక్ష్మీ మేనన్ హీరోయిన్ గా నటించింది. ఆకట్టుకునే కథా, కథనాలు, విజువల్స్, బీజీఎమ్ ఇలా శబ్దం సినిమాలో చాలా పాజిటివ్ అంశాలు ఉండడంతో ఆడియెన్స్ ను బాగానే మెప్పించింది. అయితే శబ్దం సినిమా రిలీజ్ టైమ్ లో నితిన్ ఒక ట్వీట్ చేశాడు. ఆది పినిశెట్టితో పాటు శబ్దం మూవీ యూనిట్ కు ఆల్ ది బెస్ట్ చెబుతూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. తన సినిమా ప్రమోషన్ల లో బిజీగా ఉన్న ఆది పినిశెట్టి నితిన్ ట్వీట్ కు రిప్లై ఇవ్వలేక పోయాడట. నితిన్ సినిమా రాబిన్ హుడ్ సినిమా రిలీజ్ నేపథ్యంలో ఆది పినిశెట్టి ట్వీట్ పెట్టాడు. నితిన్ కు సారీ చెబుతూ రిప్లై ఇచ్చాడు. 'ఇంత లేట్ అయినందుకు సారీ. అప్పుడు శబ్దం సినిమా రిలీజ్ టైమ్ లో ఇష్యూ ఉండడం వల్ల సరిగ్గా స్పందించలేకపోయాను. ఇంత లేటుగా రిప్లై ఇస్తున్నందుకు సారీ' అని ట్వీట్ చేశాడు. అలాగే నితన్ రాబిన్ హుడ్ సినిమా యూనిట్ కు ఆల్ ది బెస్ట్ కూడా చెప్పాడు ఆది పినిశెట్టి. ప్రస్తుతం ఈ ట్వీట్ కూడా నెట్టింట వైరలవుతోంది.

# విక్రమ్ సినిమాకు ప్రమోషన్ నిల్

**• ఆశాజనకంగా లేని కలెక్షన్లు**

చియాన్ విక్రమ్ తమిళ హీరో అయిన తెలుగులోను ఆయనకి విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. విక్రమ్ సినిమాలని ప్రేక్షకులు ఎంతో ఆదరిస్తుంటారు. అయితే అపరిచితుడు తరువాత మళ్లీ విక్రమ్ ఆ రేంజ్ సక్సెస్ చూడలేకపోతోన్నాడు. ఇటీవల విక్రమ్ చేసిన ప్రయోగాలన్నీ కూడా విఫలం అయ్యాయి. తంగలాన్ అంటూ విచిత్ర ప్రయోగం చేసి చాలా కష్టపడ్డాడు. కాని ఆ సినిమాకి రావల్సినంత గుర్తింపు రాలేదు, మూవీ కూడా సక్సెస్ కాలేదు. అయితే తాజాగా విక్రమ్ హీరోగా అరుణ్ కుమార్ వీర ధీర శూరన్ అనే చిత్రాన్ని తెరకెక్కించారు. తెలుగులో వీర ధీర శూర అనే టైటిల్‌తో వచ్చింది. అయితే ఈ రోజు ఉదయం థియేటర్లలో విడుదల కావలసిన ఈ సినిమాకు ఢిల్లీ హైకోర్టు షాక్ ఇచ్చింది. విడుదలపై మధ్యంతర నిషేధం విధించడంతో ఉదయం 9 గంటలకు పడాల్సిన షోలు అన్నీ క్యాన్సిల్ అయ్యాయి. 'వీర ధీర శూర పార్ట్ 2' చిత్రాన్ని హెచ్.ఆర్ పిక్చర్స్ పతాకం మీద రియా శిబు ప్రొడ్యూస్ చేయగా, ఈ మూవీ రిలీజ్ మీద స్టే కోరుతూ ముంబైకు చెందిన ప్రొడక్షన్ కంపెనీ బీ4యు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. చిత్ర నిర్మాణ సంస్థ తమకు శాటిలైట్ హక్కులను విక్రయించిందని, అయితే ఒప్పందం ప్రకారం విడుదలకు ముందు సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ (ఓటిటి) హక్కులను విక్రయించకూడదు. కాని దానిని ఉల్లంఘిస్తూ నిర్మాత డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ అమ్మేశారని తమ పిటిషన్ లో పేర్కొంది.దీంతో మూవీ రిలీజ్ మీద మధ్యంతర నిషేదం విధించింది. పివిఆర్, ఐనాక్స్ వంటి మల్టీప్లెక్స్ స్క్రీన్లలో ఉదయం 9 గంటలకు షెడ్యూల్ చేసిన షోలు అన్నిటినీ క్యాన్సిల్ చేశారు. ఓవర్సీస్‌లో షోలు కూడా పడాల్సి ఉంది. కానీ అక్కడ షోలు క్యాన్సిల్ అయ్యాయ్ అని సమాచారం. గురువారం వీరధీరశూర పార్ట్ 2 రిలీజ్ కాగా, బుకింగ్స్ ఏ మాత్రం ఆశాజనకంగా లేవు. ప్రమోషన్లు కూడా అంతగా జరగలేదు. ఒక రోజు విక్రమ్ టీమ్ వచ్చి మీడియాని కలిసి, ప్రెస్ మీట్ పెట్టి ఇంటర్వ్యూలు ఇచ్చి వెళ్లిపోయారు. తమిళంలో కూడా బుకింగ్స్ అంతగా ఏమి లేవు. వీర ధీర శూర సినిమా వస్తున్నట్టుగా మాకు తెలీదే అంటూ కొంత మంది సెటైర్లు కూడా వేస్తున్నారు.

# పని రాక్షసుడు చిరంజీవి : జేడీ చక్రవర్తి




మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషితో టాప్ హీరోగా ఎదిగారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండడం ఆయన మనస్తత్వం. ఎప్పుడు కూడా పెద్దగా వివాదాల జోలికి వెళ్లరు. తనని ఎవరైన పొగడడమే తప్ప విమర్శించడం అనేది ఉండదు. చిరంజీవిపై చెత్త చెత్త వార్తలు వస్తే.. మెగా ఫ్యాన్స్ అస్సలు సహించరు. అయితే ఓ సారి గులాబి హీరో జేడి చక్రవర్తి ..చిరంజీవి పెద్ద దుర్మార్గుడు.. రాక్షసుడని సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. జేడీ చక్రవర్తి ఓ మెగా అభిమాని . ఆయన హార్డ్ కోర్ ఫ్యాన్. ఆర్జీవీ గ్యాంగ్‌లో జేడీ చక్రవర్తి ఉన్నా కూడా.. అతనికి ఎవరిపైన ప్రేమ, అభిమానం ఉంటే వ్యక్తపరిచే విధానం వేరేలా ఉంటుంది. అప్పట్లో అలీతో సరదాగా షోలో జేడీ చక్రవర్తి మాట్లాడిన మాటలు ఇప్పుడు నెట్టింట్లో ట్రెండ్ అవుతున్నాయి. చిరంజీవి ఎంత కష్టపడతాడు అని చెప్పడానికి జేడీ చక్రవర్తి కొన్ని పరుష పదాలని ఉపయోగించాడు. ఘరానా మొగుడు సినిమా షూటింగ్ టైంలో జరిగిన సంఘటనని గుర్తు చేసుకుంటూ వారంకి పైగా రోజూ షూటింగ్ జరుగుతోందట. అందరూ వస్తున్నారు.. పోతోన్నారు కానీ.. చిరంజీవి మాత్రం షాట్ అయిపోయిన తర్వాత కూడా పక్కనే ఉన్న అంబాసిడర్ కార్లో పడుకుంటున్నాడట. అప్పట్లో కార్‌వ్యాన్స్ ఉండవు కాబట్టి మేకప్ రూమ్‌లో పడుకునేవారు. అయితే నేను చిరంజీవి గారిని కార్లో ఎందుకు పడుకున్నారు అని అభిమానిగా ఉండబట్టలేక అడిగాను. అప్పుడు ఆయన సమాధానం ఇస్తూ.. నేను ఒక వేళ మేకప్ రూంలో రెస్ట్ తీసుకుంటే.. నన్ను చిత్రయూనిట్ పిలవదు.. అందుకే ఇక్కడ పడుకున్నాను.. ఇక్కడ ఉంటే డైరెక్టర్ షాట్ రెడీ అంటే నాకు వినిపిస్తుంది.. నేను వెంటనే వెళ్లొచ్చు అని చెప్పారు. ఆయన అంత పని రాక్షసుడు.. దుర్మార్గుడు అంటూ చిరు పడే కష్టం గురించి చాలా గొప్పగా చెప్పుకొచ్చాడు జేడి. ఇక జ్వాల సినిమా టైంలోనూ రాళ్లు పగిలే ఎండలోనూ ఎంతో కష్టపడ్డారని, చర్మం కూడా కమిలిపోయిందని అన్నారు. జేడీ గతంలో చేసిన కామెంట్స్‌ని ఇప్పుడు మెగా అభిమానులు నెట్టింట్లో ట్రెండ్ చేస్తున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656